నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 24, జనవరి 2023 16 పేజీలు




# దేశానికి దిక్సూచిగా తెలంగాణ పాలన



**: మంత్రి జగదీష్‌రెడ్డి**

త్రిపురారం/నిడమనూర్, జనవరి 23 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని భారాస ప్రభుత్వం సబ్బండ వర్గాల సంక్షేమం కొరకు అమలు చేస్తున్న పథకాలు దేశానికి అదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం నిడమనూర్ వ్యవసాయ 2లో...



# 317 జీఓ అమలుతో.. అలజడి

**బదిలీలకు అవకాశమివ్వాలంటున్న ఉపాధ్యాయులు**

**జీరో సర్వీస్ నిబంధన మార్గదర్శకాల్లో చేర్చాలి**

**స్పౌజ్ సమస్యను పరిష్కరించాలి**

నడిగూడెం, ప్రభాతవార్త : జిల్లాల పునర్విభజనలో భాగంగా ప్రభుత్వం అమలు చేసిన జీవో 317 వివాదాస్పదంగా మారింది, రాష్ట్రపతి ఉత్తర్వుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం 2021, డిసెంబర్ 6న 317 జీవోను అమలు చేసేందుకు శ్రీకారం చుట్టింది. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఈ జీవో వర్తింపజేయడంతో అలజడి మొదలైంది. జీవోను సక్రమంగా అధ్యయనం చేయకుండా ఉద్యోగ సంఘాల నేతలను సంప్రదించకుండా ఆగమేఘాలపై జీవోను అమలు చేశారనే విమర్శలు ఇప్పటికీ వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణలో జోనల్ వ్యవస్థలో మార్పులు, చేర్పులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఆ తరువాత జోన్‌లను ఏర్పాటు చేసింది. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం ఉద్యోగాల కేటాయింపు స్థానికత ఆధారంగానే జరగాలని ఉన్నప్పటికీ సీనియారిటీని ప్రాతిపదికన తీసుకుని జూనియర్లకు నష్టం జరిగేలా చేశారని ఒకవైపు ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మరో వైపు సంఘాల నాయకులు విమర్శలు చేస్తున్నారు.

# అర్జీదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్**

సూర్యాపేట, జనవరి 23, ప్రభాతవార్త:

ప్రజలు అందజేసిన అర్జిలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్‌డే పురస్కరించుకొని కలెక్టరు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టర్ విజ్ఞప్తులను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించి 26 దరఖాస్తులు వచ్చాయి. ఈ ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ యస్. మోహన్‌రావు, ఆర్డీవో రాజేంద్రకుమార్, కలెక్టరేట్ సూపరిటెంట్ సురేందర్‌రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదులపై అలసత్వం వహించవద్దు

**జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు**

నల్లగొండ,జనవరి 23 ప్రభాతవార్త

జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో వివిధ సమస్యలపై వచ్చే ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహించవద్దని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. సోమవారం స్థానిక



2లో...

# సిఎం కెసిఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 23 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కెసిఆర్‌ను హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి హైద్రాబాద్ ప్రగతిభవన్‌లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి నియోజకవర్గంలో పాలిటెక్నిక్ కళాశాల మంజూరుచేయాలని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా మేళ్లచెరువు శివాలయం అభివృద్ధికి,జాన్‌పహాడ్‌దర్గా అభివృద్ధికి నిధులు 2లో...





# కంటివెలుగు క్యాంపును ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

తిప్పర్తి,23,జనవరి,ప్రభాతవార్త:

తిప్పర్తి మండలంలోని రైతువేదికలో నిర్వహిస్తున్న కంటివెలుగు క్యాంపును జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖి చేశారు. క్యాంపునకు కంటి పరీక్షలకోసం వచ్చిన ప్రజలకు ఎంత మందికి వైద్య పరీక్షలు నిర్వహించారో వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంటి పరీక్షలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలన్నారు.అదేవిధంగా కంటి పరీక్షలకు అవసరమైన సామగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలని, మందులు, అద్దాలు వెంటనే అందించాలని, ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట నల్లగొండ ఆర్డీవో జయచంద్రారెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## 317 జీఓ అమలుతో అలజడి

(మొదటి పేజీ తరువాయి..)

ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చి షెడ్యూల్‌ను ప్రకటించింది. మార్గదర్శకాలు ప్రకటించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో 317 జీవో ఆధారంగా స్థానికేతర జిల్లాలకు వెళ్లిన టీచర్లు ప్రస్తుతం జరగబోయే బదిలీల్లో అవకాశాలు కల్పించాలని ఆందోళన చేస్తున్నారు. రోజు రోజుకు ఆందోళన తీవ్రమవుతుంది. బదిలీలకు రెండేళ్ల సర్వీస్ నిబంధన ఎంత మేరకు సమంజసమంటున్నారు. జీరో సర్వీస్‌ను అమలు చేసి బదిలీలకు అవకాశం ఇవ్వాలంటున్నారు. అంతే కాకుండా వేర్వేరు ప్రాంతాల్లో పనిచేస్తున్న భార్యాభర్తలు(స్పౌజ్) ఒకేచోట పనిచేసే అవకాశం కల్పించాలని ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. రెండు రోజులుగా ప్రగతి భవన్‌ను ముట్టడి చారు. భార్యాభర్తలు, పిల్లలతో సహ ఈ ఆందోళనలో పాల్గొని న్యాయమైన సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నినాదాలిచ్చారు. ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులను పోలీసులు అరెస్టు కూడా చేశారు. బదిలీలు, పదోన్నతులు కల్పించేందుకు ప్రభుత్వం షెడ్యూలు ప్రకటించినప్పటికీ మార్గదర్శకాలు జారీ చేయకుండా జాప్యం చేయడానికి 317 జీవో ఆధారంగా బదిలీ అయిన ఉపాధ్యాయుల ఆందోళనే కారణంగా చెప్పవచ్చు. ఆందోళన ఫలితంగా మార్గదర్శకాలు జారీ చేయడానికి ఒకవైపు ప్రభుత్వం, మరో వైపు అధికారులు ఆలోచనలో పడ్డారు. 317 జీవో ప్రకారం వేర్వేరు చోట పనిచేస్తున్న భార్యాభర్తలు రాష్ట్ర వ్యాప్తంగా 2100 మంది ఉన్నట్లు సమాచారం. సదరు జీవో ఆధారంగా బదిలీలు కొన్ని జిల్లాల్లో మాత్రమే చేపట్టారు. రాష్ట్రంలో 33 జిల్లాలు ఉండగా కేవలం 19 జిల్లాల్లో మాత్రమే బదిలీల ప్రక్రియ పూర్తి చేసి జూనియర్‌లకు నష్టం కలిగేలా చేశారని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. స్పౌజ్ సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన మరింత ఉధృతమయ్యే అవకాశాలు లేకపోలేదు. మార్గదర్శకాలు విడుదల కాక ముందే ప్రభుత్వం స్పందించాలంటూ ఉపాధ్యాయులు చేస్తున్న ఆందోళన ఎంత మేరకు సఫలీకృతం అవుతుందో వేచి చూస్తున్నారు. 317 జీవోతో సీనియర్లకు ప్రయోజనం కలగగా జూనియర్లు స్థానిక జిల్లాలను వదిలి స్థానికేతర జిల్లాలకు వెళ్లాల్సి రావడం బాధాకరమని ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంటున్నారు. ఇదిలా ఉండగా ముందుగా స్కూల్ అసిస్టెంట్లకు ఆ తరువాత ఎస్‌జీటీలకు పదోన్నతులు కల్పించే యోచనలో ప్రభుత్వం, అధికారులు ఉన్నారు. పదోన్నతుల ద్వారా ఖాళీ అయ్యే స్కూల్ అసిస్టెంట్ పోస్టుల్లో ఎస్‌జీటీలకు పదోన్నతి కల్పించనున్నారు. స్కూల్ అసిస్టెంట్లు ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు పొందనున్నారు. మిగిలిన పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ 317 జీవోతో నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు.

**అక్రమ అరెస్టులు సరికాదు: సిహెచ్. భిక్షం, టిపిటిఎఫ్ నాయకులు**

317 జీవోతో నష్టపోయిన ఉపాధ్యాయులు న్యాయం చేయాలని ఆందోళన చేపడితే అక్రమ అరెస్టులకు పాల్పడడం అన్యాయం, సరైంది కాదు. పలు జిల్లాల్లో నిలిచిపోయిన స్పౌజ్ సమస్యను పరిష్కరించాలి. 317 జీవో ప్రకారం జూనియర్ ఉపాధ్యాయులకు నష్టం వాటిల్లినందున లోకల్ జిల్లాల్లో పనిచేసేందుకు బదిలీల్లో అవకాశం కల్పించాలి. బదిలీలకు కనీసం రెండేళ్ల సర్వీస్ నిబంధన సరికాదు. వీరి సమస్యను పరిష్కరించిన తరువాతే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి. లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తాం.

## దేశానికి దిక్సూచిగా తెలంగాణ పాలన

(మొదటి పేజీ తరువాయి..)

మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, పాలకమండలి పదవి ప్రమాణస్వీకారం స్థానిక బాలాజీఫంక్షన్‌హాల్‌లో ఎమ్మెల్యే నోముల భగత్ అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పని ఖాళీగా అయిందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతుల నడ్డివిరిచేందుకు ప్రవేశపెట్టిన నల్లచట్టాలను వ్యతిరేకించాలన్నారు. గుజరాత్ గుల్లామలా కిందపెట్టాలనే కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజల్లో ఎండగట్టాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. రైతుల సంక్షేమం కొరకు రైతుబంధు, రైతుభీమా, ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. బిజెపి వల్ల తెలంగాణకు ప్రమాదమని, మోదీ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలో ఉన్నాయని, అందుకోసం ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వాన్ని బలపర్చేందుకు బాసటగా నిలువాలన్నారు. అంతకు ముందు మండలకేంద్రంలో భారీ ద్విచక్రవాహనాల ర్యాలీ నిర్వహించడంతో పాటు కోలాటాలు, నృత్యాలు, డప్పువాయిద్యాలతో పాటు బాణాసంచాతో ఊరేగింపుగా తరలివెళ్లారు. పట్టణమంతా గులాబీమయంగా మారింది. అంతకు ముందు ఎమ్మెల్యే భగత్ మాట్లాడుతూ సాగర్ నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం చేసే అభివృద్ధిని



అడ్డుకునే, అపే శక్తి ఎవరికి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి మంకెన కోటిరెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, రాష్ట్ర అగ్రోస్ అభివృద్ధి సంస్థ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జడ్‌పి వైస్‌చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపిపి బొల్లం జయమ్మ, ఎఎంసి చైర్మన్లు మర్ల చంద్రారెడ్డి, జువ్వాజి వెంకటేశ్వర్లు, డిసిసిబి డైరెక్టర్లు ఇరిగినేని అంజయ్య, ధనావత్ జయరాంనాయక్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జడ్‌పిటిసి అబ్బిడి కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తాటి సత్యపాల్, నరేందర్, నాగయ్య, రవి, నాయకులు బాబురావునాయక్, బొల్లం రవి, డైరెక్టర్లు తిక్కనబోయిన నాగరాజుయాదవ్, ఖాసీం, రవి, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు పరిష్కార మార్గం ప్రజావాణి

**నూతన కలెక్టరేట్‌లో తొలి ప్రజావాణికి అతిథిగా హాజరైన మంత్రి పువ్వాడ**

**జిల్లా కలెక్టరేట్‌కు దేశంలోనే అరుదైన గౌరవం**

**మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

*ఖమ్మం, జనవరి 23, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాన్యుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ఈ కార్యక్రమం ద్వారా సామాన్యులు అనేక సమస్యలు పరిష్కారం అవుతున్నాయని, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సోమవారం పేర్కొన్నారు. ఖమ్మం నూతన ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ కాంప్లెక్స్ (ఐడీవోసి) హాల్ నందు జరిగిన తొలి



ప్రజావాణిలో ముఖ్య అతిథిగా మంత్రి పువ్వాడ హాజరైయ్యారు. దేశంలో ఎవ్వరికి దక్కని అరుదైన గౌరవం మన ఖమ్మం జిల్లాకు దక్కడం చాలా గర్వంగా ఉందన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి నలుగురు ముఖ్యమంత్రులు ఒక మాజీ ముఖ్యమంత్రి చేత మన కలెక్టరేట్ ప్రారంభింపకుని కలెక్టర్ విపి గౌతమ్‌ని తన సీట్‌లో కూర్చోబెట్టిన అరుదైన, అద్భుతమైన గౌరవం. ఇప్పటి వరకు దేశంలోనే ఎక్కడ జరగలేదని ఇక జరగబోదని స్పష్టం చేశారు. ఆయా శాఖల అధికారులు ఫిర్యాదు దారులను తమ బిడ్డల వలె వారికి అందాల్సిన న్యాయం చేయాలని మన తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సేవలు, ప్రభుత్వ పథకాలు, ఇతర పనులు చేయాల్సిన బాధ్యత మీ పై ఉందన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి ఏలా తీసుకువెళ్ళాలో తెలియక సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతుండేవారని, తెలంగాణ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం ఎప్పుడైతే కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి వారి సమస్యల్ని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని శాఖల జిల్లా అధికారులు ఒకే వేదిక ద్వారా సామాన్యుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రభుత్వ విధి విధానాల అమలు, ప్రజలకు సరైన పాలన, క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు, అందని వారికి ప్రజావాణి ద్వారా అందించడం జరిగిందన్నారు. అన్ని కార్యాలయాలు ఒకే సముదాయంలో ఉండటం వల్ల ప్రజల సమస్య ఒక్క దగ్గరే పరిష్కారం అవుతాయని, మరెక్కడికి వెళ్ళాల్సిన పని లేదని, ప్రజల సౌకర్యార్థం ఖమ్మం నగరం నుండి జిల్లా కలెక్టరేట్ వరకు ఫ్రీ సిటీ బస్సులను నడుపుతామని పేర్కొన్నారు. అనంతరం నూతన కలెక్టరేట్‌లోకి మారి విధులు ప్రారంభించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌కి అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

## సిఎం కెసిఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే సైదిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి..)

కేటాయించి రాష్ట్ర పండుగల హోదా కల్పించాలని సిఎం కెసిఆర్‌కు వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ఈసందర్భంగా సిఎం కెసిఆర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై అలసత్వం వహించవద్దు

(మొదటి పేజీ తరువాయి..)

కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో పాల్గొని ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదులను శాఖల వారీగా విభజించి ఆయా శాఖాధిపతులు సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలన్నారు. వయోవృద్ధుల సంక్షేమ చట్టం ప్రకారం న్యాయం చేయాలని వృద్ధ దంపతులు రొండి అంజయ్య, లింగమ్మలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారి కుమారై వెంకటరమణపై అర్జీకు ఫిర్యాదు చేశారు. శాలిగౌరారం మండలం గురజాల ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న వెంకటరమణ ప్రతి నెల అమె తల్లిదండ్రులకు 10వేలు చెల్లించాలని ఆదేశించారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## పదోన్నతులు బాధ్యతలను మరింతగా పెంచుతాయి

*కొత్తగూడెం క్రైం, జనవరి 23 - ప్రభాతవార్త:*

పదోన్నతులు మనపై మరింతగా బాధ్యతలను పెంచుతాయని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. ఏఎస్సై నుంచి ఎస్సైలుగా పదోన్నతి పొందిన ఏడుగురు ఎస్సైలుగా బాధ్యతలు చేపట్టిన వారు ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిశారు. 1984 బ్యాచ్‌కు చెందిన వీరు ఇటీవల ఎస్సైలుగా పదోన్నతి శిక్షణను పూర్తి చేసుకున్నారు. పదోన్నతిపై జిల్లాలో రిపోర్టు చేసిన వీరికి జిల్లాలో పోస్టింగ్‌లు కల్పించడం జరిగింది. పోలీస్‌శాఖలో కానిస్టేబుల్ స్థాయి నుంచి ఎస్సై వరకు పదోన్నతులు పొంది అత్యంత అనుభవాన్ని సాధించడం గొప్ప విషయం అని అన్నారు. నూతనంగా భర్తీ అయిన పోలీసు అధికారులు, సిబ్బందికి విధి నిర్వహణలో వారి అనుభవాలను పంచుకుంటూ క్రమశిక్షణ, విధేయత గురించి నేర్పించాలని సూచించారు.

## సున్నంబట్టికి నష్టపరిహారం చెల్లించాలి

**-సీతమ్మసాగర్ ప్రాజెక్టు ద్వారా గ్రామానికి ముప్పు**

**-కలెక్టర్ వద్దసున్నంబట్టి గ్రామస్తుల మొర**

*దుమ్ముగూడెం,ప్రభాతవార్త ::*

దుమ్ముగూడెం వద్ద గోదావరి నదిపై కడుతున్న సీతమ్మసాగర్ ప్రాజెక్టు వల్ల గోదావరి ఒడ్డున ఉన్న సున్నంబట్టి గ్రామం పూర్తిగా ముంపు ఏర్పడుతుందని అధిక వర్షాలు,వరదలు వస్తే ప్రాజెక్టు వల్ల గ్రామం మొత్తం ముంపుకు గురయ్యే అవకాశాలు ఉన్నందున గ్రామస్తులందరికి నష్టపరిహారం చెల్లించి ఎత్తైన ప్రదేశంలో ఇంటి స్థలాలు కేటాయించాలని సున్నంబట్టి గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్‌కు తమగోడును విన్నవించుకున్నారు. ఇటీవల వచ్చిన గోదావరి వరదల్లో తీవ్రంగా నష్టపోయి ఉన్న గ్రామస్తులకు సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే పూర్తిగా నిరాశ్రయులవుతారని ఇంటికి రూ.10లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించి ఎత్తైన ప్రదేశంలో ఇంటి స్థలం కేటాయించాలని వారు కలెక్టర్‌కు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. దీంతో స్పందించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ స్థానిక తహసిల్దార్‌కు ఫోన్‌ద్వారామాట్లాడి సంబంధిత విషయమై పూర్తి నివేదిక పంపించాల్సిందిగా తహసిల్దార్ చంద్రశేఖర్‌ను ఆదేశించారు. స్థానిక సర్పంచ్ జుంజురిలక్ష్మణ్, వెంబరి అర్జున్, చెల్లా వెంకటేశ్వరరావు, జుంజురి జైసింహా, కే.రాజు, గోపమ్మ, పోచమ్మ, రమణమ్మ, నర్సమ్మ, సమ్మక్క, మంగవేణి, సరిత, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వైభవంగా సామూహిక కుంకుమార్చనలు

**నేరేడుచర్లటౌన్ జనవరి 23 ప్రభాతవార్త**

ఆర్యవైశ్యుల కులదైవం శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని వాసవి వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో అ త్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. స్థానిక శివాలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలునిర్వహించారు. ఆలయపూజారి ఉగ్రదండి శివప్రసాద్‌శర్మ మహిళలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం జరిపించారు. ఈ సందర్భంగా స్థానిక వృద్దాశ్రమంలోని 5గురు వృద్ధ మహిళలకు రూ.1000ల ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ ఇంటరే న్షనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గరిణె అరుణ, వాసవి వనితాక్లబ్‌అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొత్త లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలత, గజ్జల కోటేశ్వరరావు, పొలిశెట్టి సంధ్య, కోశాధికారులు ఈగాభాగ్యలక్ష్మి, పారేపల్లి అశోక్, సభ్యులు రాచకొండ శ్రీనివాసరావు, వీరవల్లి కోటేశ్వరరావు, ఊటూకూరు నటరాజ్, పాల్వాయి గోపాలకృష్ణ, తడకమళ్ల పరమేశం, గుండా రామ్మూర్తి, కొత్త పద్మ, ఇందిర,



లావణ్య, గెల్లి మహాలక్ష్మి, అరుణ, రాజ్యలక్ష్మి, స్వాతి, శివాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు తదితరులుపాల్గొనా న్నరు.

# మేళ్ళచెరువు జాతరకు కొబ్బరికాయల పాటద్వారా రూ.6లక్షల 56వేల రాబడి

**మేళ్ళచెరువు జనవరి 23 ప్రభాతవార్త**



స్థానిక శ్రీఇష్టకామేశ ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం మహా శివరాత్రి జాతరకు సంబంధించిన కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు వేలం పాటలు ఉత్సా హభరితంగా సాగాయి. ఐదు రోజుల జాతరలో ఆలయ ప్రాంగణంలో కొబ్బరికాయలు అమ్ముకునేందుకు హకు ్క పొందే పాట రూ.3లక్షల 60 వేలు, లడ్డు, పులిహోర ప్రసాదములు అమ్ముకునే హక్కు పాట రూ.2లక్షల 60వేలు, కొబ్బరిచిప్పల పాట రూ.36వేలకు పాటదారులు దక్కించుకున్నారు. మొత్తం మీద ఆలయమునకు రాబడి రూ.6లక్షల 56 వేలు రాబడి వచ్చింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, చైర్మన్ వ్రా వెంకటరెడ్డి, ఇన్‌స్పెక్టర్ రమేష్, కార్యనిర్వహణ అధి కారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కొండారెడ్డి, శ్రీనివాస రెడ్డి, నర్సింహారెడ్డి, జాతర కమిటిల సభ్యులు పాల్గొన్నారు.

# అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి

**గరిడేపల్లి జనవరి 23 ప్రభాతవార్త**

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడా రు. గ్రామాలలో సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు పోవాలని కోరారు. అంతకు ముందు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులను నిలదీశారు. గ్రామాలలో విద్యుత్ సమస్యలు అలానే ఉంటున్నాయని కనీసం కరెంట్ అధికారులు, ప్రజాప్రతినిధులు ఫోన్లు కూడా ఎత్తడం లేదని కోదండరాంపురం, అబ్బిరెడ్డిగూడెం సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్ సమస్యల గురించి ఎన్నిసార్లు నివేదించినా అసలు పట్టించుకోవడం లేదన్నారు. ఉపాధి హామీకూలీలు, పనికి వెళ్లిన వాళ్లకి మస్టర్ పెట్టకుండా వాళ్లకు కూలీ డబ్బులు ఇవ్వడం లేదని, హరితహారంలో భాగంగా మొక ్కలకు నీళ్లుపోసిన టా ్యంకర్లకు బిల్లు మంజూరు చేయలేదని చిన్నగారకుంటతండా సర్పంచ్ అనా న్నరు. ఉపాధి హామీ విభాగం గురించి ఎన్నిసార్లు ఎన్ని మీటింగ్‌లలో చెప్పినా చూస్తాం, చే స్తాం అని మభ్యపెడుతున్నారు తప్ప పనులు మాత్రం చేయడం లేదన్నారు. విద్యార్థుల ట్రావెల్ అలవెన్స్ ల గురించి ఎంఈవోను రాయినిగూడెం ఎంపిటిసి ప్రశ్నించారు. మొత్తం 18 శాఖలకుగాను 14 శాఖల అధికారులు సమావేశానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, ఎంపిడివో వనజ, తహసిల్దార్ కార్తీక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లుల కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**హుజూర్‌నగర్ జనవరి 23 ప్రభాతవార్త**

పట్టణంలో సోమవారం శ్రామిక్‌నగర్‌లోని హమాలీ వర్కర్స్ ఆఫీస్‌నందు అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టియు, సిఐటియు, టిఆర్‌ఎస్‌కెవి నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా పట్టణంలో అకారణంగా మూసివేసిన మిల్లుల గురించి చరి ్చంచడమైంది. వందలాదిమంది కార్మికులకు ఉపాధి కలి ్పంచే మిల్లులను మూతపెట్టడం, కార్మికులను నడిరోడ్డుపైకి నెట్టివేయడం సరైంది కాదన్నారు. రైస్ మిల్లు వాటాదారులకు అంతర్గత సమస్యలు ఉంటే చర్చించుకొని పరిష్కరించుకోవాలి. కానీ మిల్లు మూత పెట్ ్టడం సరైంది కాదన్నారు. పట్టణంలోని రెండు పార్‌బాయిల్డ్ మిల్ ్లలు అకారణంగా లాభాలలో నడుస్తున్నప్పటికీ మూతవేయడం సరైంది కాదని, వెంటనే రైస్ మిల్లులను తెరవాలని కార్మికుల కుటుంబాలను ఆ దుకోవాలని ఈసందర్భంగా మేకల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మిల్లులను వెంటనే తెరవనిపక్షంలో అన్ని కార్మిక సంఘాలు ఐక్యకార్యాచరణతో మూతపెట్టిన మిల్లుల ముందు ధరా ్నలు చేస్తామని, అవసరమైతే సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుపోతామని హెచ్చరించారు. అప్పటికీ పరిష్కరించని పక్షంలో పోరాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు పోవాలని అఖిలపక్షాల కారి ్మక సంఘాల సమావేశం తీర్మానించింది. ఈ కార్యక్రమంలో కాకి అజయ్, పి.గురవయ ్య, వెంకన్న, పర్వతాలు, మల్లయ్య, సైదులు, మన్నెం పెదనాగేశ్వరరావు, వీరయ్య, రాజు, పటేల్, ముఖేష్, చిన్న నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య కార్మికులకు సంక్షేమ పథకాలను అందించాలి

**అనంతగిరి, జనవరి 23 ప్రభాతవార్త**

మత్స్య సహకార సంఘం సభ్యులకు ప్రభుత్వం వివిధ రకాల సంక్షేమ పథకాలను అందజేయాలని ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావును కలిసి ఈ బడ్జెట్‌లో మత్స్యకారులకు రూ. 3 వేల కోట్లు కేటాయించి వివిధ పథకాలు అమలు చేయాలని సోమవారం ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు, శాసన మండలి సభ్యులు డాక్టర్ బండ ప్రకాష్‌తో కలిసి హైద్రాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో వినతిపత్రం అందించినట్లు ముదిరాజ్ రాష్ట్ర యువత అధ్యక్షుడు డాక్టర్ గుండ్లపల్లి శ్రీను తెలిపారు. సోమవారం మండల పరిధిలోని ఖానాపురంలో ఆయన మాట్లాడుతూ చేపలు పట్టుకుని జీవనం సాగిస్తున్న మత్స్యకార్మికులకు ప్రభుత్వం ఆర్థిక బలోపేతంలో భాగంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ సలహాదారు పిట్టల రవీందర్, ముదిరాజ్ ఉపాధ్యక్షులు పల్లెబోయిన అశోక్, ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి జగన్ ముదిరాజ్, యువత సమన్వయకర్త ఒక్క శ్రీనివాస్, ముదిరాజ్ రాష్ట్ర నాయకులు మర్రి ప్రభాకర్, దమ్మిగారి కనకయ్య, ఉప్పర వేణి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మట్టంపల్లి జనవరి 23 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమ వారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వ హణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

## - తహసిల్దార్ రమణారెడ్డి

**తిరుమలగిరి జనవరి 23 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్య క్రమాన్ని ప్రజలందరు వినియోగించుకోవాలని తహసిల్దార్ రమణారెడ్డి కోరారు. సోమవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నిర్వహించిన కంటివెలుగు కార్యక్రమంలో ఆయన కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే కంటి వెలుగు కార ్యక్రమాన్ని మండలంలోని, గ్రామాలలో ప్రజలు పరీక్షలు చేయించుకొని అవసరం ఉన్నవారు ఉచితంగా అద్దాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి డా.వందన, సిహెచ్‌వో బిచ్చు నాయక్, సూపర్ వైజర్ స్వరూపకుమారి, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు సరైన సమాచారం అందించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

**వలిగొండ ప్రభాతవార్త:**



పీఎం అజయ్ ప్రోగ్రాం కింద మండలాఇకి మంజూరైన బోరు మోటర్, టైలరింగ్ యూనిట్ల లబ్ధిదారులకు సరైన సమాచారం అందించకుండా కేవలం కొద్దిమంది లబ్ధిదారులకు సమాచారం అందించి వారి చేత ఇంటర్వ్యూలు నిర్వహించిన మండల పరిషత్ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అదికారులు చాటుమాటు వ్యవహారం చేయాల్సిన పరిస్థితి ఎందుకొచ్చిందని అన్నారు. ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఏ రకంగా సమాచారం పోయిందని మిగతా వారికి ఎందుకు సమాచారం లేదని అధికారులు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కేవలం కొద్దిమందికి మాత్రమే లబ్ధి చేకూరడం ఏమిటని దీనిపై పూర్తిస్థాయిలో సమాధానం చెప్పాలని లేనిపక్షంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని అన్నారు.

**పాస్‌పోర్ట్ పోయినది**

గడ్డిపాటి సాయి సందీప్ తండ్రి సాంబశివరావు, వయసు: 22 సం. ఓసీసీ: విద్యార్థి, ఆర్/ఆఫ్ ప్లాట్ నెం. 503, సాయి రెసిడెన్సీ, పెదవడ్లపూడి గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా
వివరాలు: 22/01/2023 ఉదయం 11:00 గంటలకు అయ్యప్ప గుడి ప్రారంభోత్సవాన్ని సందర్శించడానికి విజయవాడ నుండి చిట్యాల్‌టౌన్, నల్గొండ జిల్లా మండలానికి వచ్చాను. గుడి ప్రారంభోత్సవం తర్వాత, నా అసలు పాస్ పోర్ట్ ఫైల్ నంబర్ వీఎస్2060170240117, పాస్ పోర్ట్ నెం. పీ9995642 కలిగి ఉన్న నా ఒరిజినల్ పాస్ పోర్ట్ ఉన్న నంబర్ ఏపీ 27 సీడీ 0999 ఉన్న నా కారులో ఉంచిన నా పాస్ పోర్ట్, ఇతర సర్టిఫికేట్లు పోయాయి. పుట్టిన తేదీ 29/03/2000, జారీ చేసిన తేదీ 25/04/2017 గడువు తేదీ 24/04/2027. న పేర్కొన్న నా పాస్‌పోర్ట్ బ్యాగ్‌ను దొరికితే ఇవ్వాలని కోరుతున్నాను.
ఫోన్ నెంబర్ 8374434443

## టిఐఈఆర్‌టీఏ క్యాలెండర్ ఆవిష్కరణ


*చిట్యాల రూరల్, జనవరి 23 (ప్రభాతవార్త)*

తెలంగాణ ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం 2023 క్యాలెండర్‌ను తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో ఆ సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు బోయ శ్రీనివాసులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం ప్రతి పాఠశాలలో ప్రత్యేక ఉపాధ్యాయులను నియమించాలని, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఐఈఆర్‌టిలను విలీనం చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, బదిలీలను కూడా సాధారణ ఉపాధ్యాయులతో పాటు చేయాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. విజయచారి, రాష్ట్ర కోశాధికారి కె. దామోదరచారి, వ్యవస్థాపక అధ్యక్షులు బి. మల్లేష్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షులు సునీత, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు పాషా, సంఘం సభ్యులు శ్రీనివాసరాజు, కిరణ్, విజయలక్ష్మి, వసంత, సుహాసిని, మధురవాణి, స్నేహలత, సుదేష్ణ, సద్గుణ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*చిట్యాల రూరల్, జనవరి 23 (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన అవిశెట్టి ముత్యాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామంలోని ముత్యాలు నివాసంలో నిర్వహించిన దశదినకర్మకు బిజెపి రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్, మాజీ జడ్పీటీసీ శేపూరి రవీందర్ హాజరై మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేలను ఆర్థిక సాయంగా అందజేశారు. ఆయన వెంట బిజెపి జిల్లా నాయకులు పల్లపు బుద్ధుడు, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మహాలింగం, బూత్ అధ్యక్షులు ఈదుల పవన్, చింతకాయల రాము, ఉయ్యాల లింగస్వామి, కొయ్యాడ సత్యనారాయణ, యువజన నాయకులు పాకాల దినేష్, పాలకూరి వెంకన్న, రావుల దినేష్, మాజీ వార్డు సభ్యులు రూపని నర్సింహ, రైతు సంఘం నాయకులు పల్లపు బజారు, కొండ మహేష్, జనగాం స్వామి, చిట్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కంటి వెలుగు దేశానికి వెలుగు

### దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

*డిండి, జనవరి 23, (ప్రభాతవార్త):*



సంపూర్ణ అందత్వ నిర్మూలన ప్రభుత్వం లక్ష్యం అని దేవరకొండ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం డిండి మండల కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భౌతికంగా చూపు కోల్పోయిన వారికి తిరిగి చూపు ప్రసాదించడానికి చేపట్టిన కార్యక్రమమే కంటి వెలుగు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీత జనార్ధన్‌రావు, రైతుబంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ల తుం నాగార్జున్‌రెడ్డి, మాదవరం శ్రీనివాస్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పేర్వాల జంగారెడ్డి, స్థానిక సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న, ఎంపీటీసీలు, బుషిపాక వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు దుస్తులు అందజేత

*తిరుమలగిరి జనవరి 23 (ప్రభాతవార్త)*



తిరుమలగిరి మున్సిపాల్టీకేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో క్రికెట్ క్రీడాకారులకు ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సోమవారం క్రికెట్ దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు మంచి నైపుణ్యత సాధించి క్రీడలలో రాణించాలని చెప్పారు. ఈ కార్య క్రమంలో టీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపిపి కొమ్మనేని సతీష్‌కుమార్, నాయకులు సురేష్, నాని శ్రీను, అడ్డబొట్టు చారి, క్రీడాకారులు తది తరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీలకు నిధులు మంజూరు

*తిరుమలగిరి జనవరి 23 (ప్రభాతవార్త)*



తిరుమలగిరి మండలంలో నూతనంగా ఏర్పడిన 9 గ్రామ పంచాయితీలకు గాను 5 గ్రామపంచాయితీలకు రూ.20ల క్షల చొప్పున నిధులు మంజూరయ్యాయని ఎంపిడివో ఉమేష్‌చారి ఒక ప్రకటనలో తెలిపారు. 1.చింతలకుంటతండా, 2.మర్రికుంట తండా, 3.మొండి చింతతండా, 4.రాఘవాపురం, 5.సిద్ది సముద్రం గ్రామపంచాయితీలకు నిధులు మం జూరయ్యాయని త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.

## బిఆర్ఎస్‌లోకి పలువురు చేరిక

*మిర్యాలగూడ క్రైం, జనవరి 23 (ప్రభాతవార్త)*



మిర్యాలగూడ పట్టణంలోని 34, 35వ వార్డు నుంచి కాంగ్రెస్‌పార్టీ నాయకులు దైద వెంకటేశ్వర్లు, దైద రాజుల ఆధ్వర్యంలో సుమారు 200మంది కార్యకర్తలు సోమవారం పట్టణ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఉపాధ్యక్షులు ఉబ్బపల్లి మధు, ఎస్‌సి కమిటి అధ్యక్షులు దైద సోమసుందర్‌ల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే భాస్కర్‌రావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు పెద్ది శ్రీనివాస్‌గౌడ్, బాసాని గిరి, ఎండి షోయబ్, నాగభూషణం, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

*మేళ్ళచెరువు జనవరి 23 (ప్రభాతవార్త)*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా స్వ యంభు శివలింగమునకు మహా న్యాసపూర్వక రుద్రాభిషేకములు, పంచామృత అభిషేకములు, అమ్మవారికి కుంకు మార్చనలు, సప్తహారతులు, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమా లలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతి

*కనగల్, జనవరి 23 (ప్రభాతవార్త)*



భారత స్వాతంత్ర్య పోరాట యోధుడు నేతాజి సుబాష చంద్రబోస్ 126వ జయంతిని పురస్కరించుకుని సోమవారం జనమైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కంబాల శివలీల శాఖా గ్రంధాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ ఇంచార్జి కుసుమశ్రీ, గ్రంధాలయ అభివృద్ది కమిటీ చైర్మన్ బచ్చగోని కిరణ్ యాదవ్, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ స్టవ్ వాడకంపై అవగాహన

*తుర్కపల్లి (ప్రభాతవార్త):*

తుర్కపల్లి మండల కేంద్రంలోని పడాల ముత్యాల మెమోరియల్ హైస్కూల్లో సోమవారం ఉపాధ్యాయులకు శ్రీవైష్ణవి ఇండన్ గ్రామీణ వితరక్ తుర్కపల్లి వారు సేఫ్టీ టిప్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్యాస్ స్టవ్‌ని ఏవిధంగా వాడుకోవాలి అనే విషయంపై అవగాహన కోసం సేఫ్టీ టిప్స్ ఏ విధంగా పాటించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మల్లేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు ఆకుల గిరిజ, సునీత, కల్పన, వాణి తదితరులు పాల్గొన్నారు.



# తొలగించిన కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

*కోదాడ రూరల్, జనవరి 23 ప్రభాతవార్త*

పట్టణంలోని 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అఖిలపక్ష నాయకులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక పబ్లిక్ క్లబ్‌లో సిపిఎం ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం సిపిఎం పట్టణ కార్యదర్శి ముత్యాలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ 30 పడకల ఆసుపత్రిని 100 పడకలుగా నిర్మాణం చేసి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. 30 పడకల ఆసుపత్రిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం 15 పడకల ఆసుపత్రిగా మార్చి ముగ్గురు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు తీసివేశారని, దీంతో మనస్తాపం చెందిన ఉష అనే మహిళ ఆత్మహత్యకు



పాల్పడిందన్నారు. భాదితురాలి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పి నేటికీ పర్మినెంట్ చేయకపోగా ఉన్న ఉద్యోగుస్తులను తొలగిస్తున్నారన్నారు. తీసివేసిప ఔట్‌సోర్సింగ్ కార్మికుల పరిస్థితి ఘోరంగా ఉందని, జీవనోపాధిని కోల్పోయి ఆత్మహత్యలకు దారి తీశాయని, వారిని యధా విధిగా విధుల్లోకి తీసుకునేంత వరకు ఉద్యమం కొనసాగిస్తామన్నారు. ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పందరి నాగి రెడ్డి, పిల్లుట్ల శ్రీనివాస్, ఏపూరి రాజు, జె. నర్సింహారావు, కాసాని కిషోర్, గంటా నాగరాజు, పొడు గు హుస్సేన్, కుదరవెల్లి బసవయ్య, మునీర్, బానోతు బాబునాయక్, వడ్డేపల్లి కోటేశ్వరరావు, కందుకూరి ఉపేందర్, కందుల వీరబాబు, పాతకొట్ల శ్రీనివాస్, పిడతల శంకర్, పాలె రాము, చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

*కోదాడ రూరల్, జనవరి 23 ప్రభాతవార్త*

ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉంటూ మండల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని ఎంపిపి చింతా కవితా రాధారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాటా ్లడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని, గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సహకారంతో మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామన్నారు. అధికారులు విధి నిర్వహణలో అలసత్వం వహించరాదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజాప్రతినిధులు, అధికారులు వారధిగా వ్యవహరించి ప్రజలకు చేరువ చేయాలని, ప్రభుత్వ



లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మల్లెల రాణి, ఎంపీడీవో విజయశ్రీ, ఎంపీవో తుమ్మల నాగేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

*కోదాడ టౌన్, జనవరి 23 ప్రభాతవార్త*



భారతదేశ స్వాతంత్ర్య సమరమోధుడు నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక క్రాంతి హైస్కూల్‌లో బిజెపి యువమోర్చా అధ్యక్షుడు ఏపూరి గణేష్ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహజంచారు. ఈ సందర్భంగా బిజెపి ఓబిసి రాష్ట్ర అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్య దర్శి అక్కిరాజు యశ్వంత్‌లు మాట్లాడుతూ నాకు రక్తాన్ని ఇవ్వండి మీకు సా ్వతంత్ర్యాన్ని ఇస్తానని చెప్పి జననమే కానీ మరణం లేని నా తల్లి భరత మాత కన్న గొప్ప వీరుడు సుభాష్ చంద్రబోస్ అని నేటికీ ఎంతో మంది హృదయాల్లో బతికే ఉన్నా స్వతంత్ర్య సమరయోధుడు, వీరుడు సుభాష్ చంద్రబోస్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు నకిరేకంటి జగన్‌మోహన్‌రావు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సాతులూరి హనుమంతరావు, ఓరుగంటి పురుషోత్తమరావు, జిల్లా ఐటి సెల్ కన్వీనర్ కొండ్లే రవికుమార్, దుగ్గి వెంకటేష్, చల్లా వెంకటకృష్ణ, ఉప్పతల వినయ్, కొండ, కోటకొమ్ముల భాగ్యలక్ష్మి, పిడతల శంకర్, రౌతు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్‌లో నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

*కోదాడ రూరల్, జనవరి 23 ప్రభాతవార్త*



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం భారత స్వాతంత్ర్య పోరాట యోధుడు నేతాజి సుబాష చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ నేతాజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ నేతాజి సుభాష్ చంద్రబోస్ సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను నుండి దేశం నుండి తరిమికొట్టవచ్చని నమ్మి అది ఆచరణలో పెట్టాడన్నారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అనే రాజకీయ పార్టీని స్థాపించి ఆజాద్ హింద్ ఫౌజ్ అనే సైన్యాన్ని కూడా స్థాపించాడన్నారు. బోస్ సహాయ నిరాకరణ ఉద్యమ సమయంలో చిత్తరంజన్‌దాస్‌తో కలిసి పశ్చిమ బెంగాల్‌లో ఉద్యమం కూడా నిర్వహించాడని తెలిపారు. బోస్ ఆశయాలను అందరూ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు రమేష్, నరేష్‌రెడ్డి, ఎజాజ్, స్రవంతి, జనార్ధన్, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# 71 మందికి కళ్లద్దాలు పంపిణీ

*నడిగూడెం, జనవరి 23 ప్రభాతవార్త*

మండలంలోని వల్లాపురం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుంది. సోమవార ం 143 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 71 మందికి కళ్లద్దాలను పంపిణీ చేసినట్లు త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన వారంతా స్వచ్ఛంధంగా ము ందుకు వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. తహసీల్దార్ నాగేశ్వరరావు కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిత, ఎంపీవో లింగారెడ్డి, హత్యా నాయక్, విజయ్‌కుమార్, కళావతి, రమాదేవి, పద్మావతి, నర్మద, మధు, ఉప్పలయ్య, అశోక్, పంచాయితీ కార్యదర్శి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రాహం స్టేయెన్ 24వ వర్ధంతి

*కోదాడ టౌన్, జనవరి 23 ప్రభాతవార్త*



పట్టణంలోని మాతానగర్ బిసిఎం కల్వరి వెలుగు చర్చి నందు ఫాస్టర్ మాడుగుల సుందర్‌రావు ఆధ్వర్యంలో క్రిస్టియన్ మిషనరీ గ్రాహం స్టేయిన్ 24వ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తులు వెలిగించి వారి కుటుంబం కొరకు రెవ లూకాకుమార్ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాహం స్టేయెన్ తన ఇద్దరు కుమారులు జనవరి 23, 1999వ సంవత్సరంలో మతోన్మాధుల చేతిలో హత్యకు గురయ్యారన్నారు. భారతదేశం గొప్ప సేవకుడిని కోల్పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ ఇడుగురాల రాజేష్, ఫాస్టర్ పగిడిపల్లి కిషోర్, మాతంగి నెహెమ్యా, డేవిడ్ కాంతారావు, స ంపత్, ప్రవీణ్, సందీప్ తదితరులు పాల్గొనా ్నరు.

# మండల అభివృద్ధికి కృషి చేయాలి

*అనంతగిరి, జనవరి 23 ప్రభాతవార్త*



మండల సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రతి నిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు కోరు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని, గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సహకారంతో మండలాన్ని ఆదర్శ మండలం గా తీర్చిదిద్దుతామన్నారు. అధికారులు విధి నిర్వహణలో అలసత్వం వహించరాదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజాప్రతినిధులు, అధికారులు వారధిగా వ్యవహరించి ప్రజలకు చేరువ చేయాలని, ప్రభుత్వ లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జగదీష్‌కుమార్, తహసీల్దార్ సంతోష్ కిరణ్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

*కోదాడ రూరల్, జనవరి 23 ప్రభాతవార్త*



వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా సోమవారం కోదాడ వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో స్థానిక కోదండరామాలయంలో వాసవి అమ్మవారి సన్నిధిలో పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కుంకుమ పూజలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ చల్లా లక్ష్మీనర్సయ్య సౌజన్యంతో అమ్మవారితో ఆతా ్మర్పణ చేసిన 102 గోత్రికుల పేర్లు గల కార్డులను భక్తులందరికీ పంపిణీ చేశారు. తదుపరి ఉపాధ్యక్షుడు గుడుగుంట్ల సాయి దంపతుల సౌజన్యంతో భక్తులకు ప్రసాదాలు అందించారు. అనంతరం చీదెళ్ల కృష్ణమూర్తి సుబ్బరత్నమ్మ దంపతులు, వారి కుటుంబ సభ్యుల సహకారంతో 250 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు ఇమ్మడి సతీష్‌బాబు, ప్రధాన కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఉమ్మడి జిల్లా గవర్నర్ వంగవీటి వెంకటగురుమూర్తి, చల్లా విజయశేఖర్, చల్లా లక్ష్మీనర్సయ్య, బండారు శ్రీనివాసరావు, గుడుగుంట్ల సాయి, పత్తి నరేందర్, కాళంగి వెంకటేశ్వర్లు, దేవరశెట్టి శంకర్, వెంపటి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

*అనంతగిరి, జనవరి 23 ప్రభాతవార్త*



నిరంతరం ప్రజా సమస్యలే ధ్యేయంగా ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా పనిచేస్తున్న జర నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు కోరారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో తహసీల్దార్ సంతోష్ కిరణ్‌ను ప్రత్యేకంగా కోరారు. మండలంలో ప్రభుత్వ స్థలం ఉందని గతంలో కూడా మీ దృష్టికి తీసుకువచ్చామని తెలిపారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసేందుకు ప్రజా ప్రతినిధులందరూ కూడా సానుకూలంగా ఉన్నట్లు త్వరలో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. సర్వసభ్య సమావేశంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరిన సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాస్‌కు ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గరిడేపల్లి మురళి, కొలిచలం నరేష్‌లు ధన్యవాదాలు తెలిపారు.

## క్రీడల్లో ప్రతిభను చాటాలి

*నడిగూడెం, జనవరి 23 ప్రభాతవార్త*



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన క్రీడలను సోమవారం ఇంచార్జి ప్రిన్సిపాల్ కర్నాటి శ్రీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో ప్రతిభను చాటుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలన్నారు. పోటీల్లో పాల్గొన్నప్పుడే క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చన్నారు. గెలుపు, ఓటములు సహజమని పేర్కొన్నారు. కబడ్డి, వాలీబాల్, క్యారమ్స్, స్కిప్పింగ్, రన్నింగ్ తదితర పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు కృష్ణ, శాంతయ్య, నవీన్‌కుమార్, వెంకన్న, ఈశ్వర్, వెంకటేశ్వరరావు, నాగరాజు, ఉపేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

*కోదాడ టౌన్, జనవరి 23 ప్రభాతవార్త*



పట్టణంలోని 1, 10, 19, 28 వార్డులలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి కోరారు. మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డితో కలిసి పలు వార్డుల్లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను పరిశీలించారు. ప్రతి రోజు 140 మందికి తగ్గకుండా ఉచిత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోగులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. అవసరమైన ప్రతి ఒక్కరికీ కళ్ల జోళ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక కళ్లజోళ్లు అవసరమైన వారికి ప్రత్యేక ఆర్డర్ ద్వారా ఆరోగ్య కార్యకర్తలు వారం రోజుల్లో అందజేస్తారని తలెఇపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వేణుగోపాల్, బస్తీ దవాఖానా వైద్యురాలు జ్యోష్న, డాక్టర్లు విజయకుమార్, వీరేందర్, సురేంద్ర, రూప, రాధా, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానాను ప్రారంభించాలి

*నడిగూడెం, జనవరి 23 ప్రభాతవార్త*




మండల కేంద్రమైన నడిగూడెంలో నిర్మించిన పల్లె దవాఖానాను వెంటనే ప్రారంభించాలని పలువురు కోరుతున్నారు. ప్రభుత్వం గ్రామాల్లో ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు పల్లె దవాఖానాలను నిర్మిస్తుంది. నడిగూడెంలో రూ. 5 లక్షల వ్యయంతో పల్లె దవాఖానాను నిర్మించారు. ఒకటి, రెండు మైనర్ పనులు మిగిలిపోయాయి. వెంటనే పూర్తిగావించి దవాఖానాను ప్రారంభిస్తే ప్రజలకు వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో వైద్య సేవలను విస్తరించేందుకు ఎన్నో చర్యలు చేపడుతుంది. ప్రస్తుతం కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో అధికారులు స్పందించి దవాఖానాను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

*మునగాల, జనవరి 23 ప్రభాతవార్త*



స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థులకు సోమవారం స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విదా ్యర్థులకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. పోటీల్లో విజేతలైన ముగ్గురికి మెమొంటోస్, సర్టిఫికెట్‌లను ప్రధానం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణప్రసాద్, కొండ్లే రవికుమార్‌లు మాట్లాడుతూ ఈ నెల 29న ప్రధాన మంత్రి మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో పరీక్షలపై చర్చా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. విద్యార్థులు గురవుల పట్ల గౌరవంతో ఉండాలని, పరీక్షా సమయంలో ఆందోళన చెందకుండా చదువు కుని మంచి మార్కులు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బొర్రా నవీన్, వీరబాబు, కంటు వీరబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మాయిలపై వివక్షత లేకుండా చూడాలి

*చిట్యాల రూరల్, జనవరి 23 ప్రభాతవార్త*



మండలంలోని గుండ్రాంపల్లిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలతో ప్రతిజ్ఞ చేయించి గ్రామంలో ప్లకార్డులను ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థినిలను ఉద్దేశించి అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ లైంగిక వివక్ష నిర్మూలన దిశగా చైతన్యం తీసుకురావాలన్నారు. ఆడపిల్లల పట్ల వివక్ష చూపవద్దని వారి హక్కులు, భాద్యతలు, వ్యక్తిగత శుభ్రత, రక్తహీనత నివారణ, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, రాంరెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు మండలోజు, లక్ష్మమ్మ, బండమీది శమంత, బత్తుల ఇందిర, రాచకొండ కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రం

*చిట్యాల రూరల్, జనవరి 23 ప్రభాతవార్త*



కార్మిక హక్కులను కాలరాసేలా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, రైతు సంఘం జిల్లా నాయకులు ఆరూరి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన ప్రజా సంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాలను రద్దు చేస్తూనే అ క్రమంగా రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేస్తూనే అమలు చేయడానికి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 26న దేశవ్యాప్తంగా జరగనున్న నిరసన కార్యక్రమంలో రైతులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహ, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, వ్యకాస మండల కార్యదర్శి మెట్టు పరమేష్, జిఎంపిఎస్ మండల నాయకులు మెట్టు నర్సింహ, ఐద్వా మండల అధ్యక్షులు కందుల కవిత, సుశీల, మంగమ్మ, అలివేలు, పద్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటుకు నిధులు మంజూరు

*చిట్యాల రూరల్, జనవరి 23 ప్రభాతవార్త*



మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో మంచి నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి రూ. 3 లక్షలు మంజూరు చేయడం పట్ల బిఆర్ఎస్ జిల్లా నాయకులు బోయపల్లి శ్రీనివాస గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ వార్డు సభ్యులు హెచ్చు స్వామి, బిఆర్ఎస్ గ్రామ కోఆర్డినేటర్ రూపని దుర్గయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పెర్క సైదులు, ప్రధాన కార్యదర్శి వలిగొండ సురేష్, నాయకులు లక్క కిష్టయ్య, నకిరేకంటి గణేష్‌లు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఉరుమడ్ల గ్రామంలోని తన స్వగృహానికి విచ్చేసిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల గ్రామానికి నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని విన్నవించగా ఏర్పాటుకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆయన స్పందించి రూ. 3 లక్షలను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. నీటి శుద్ధి యంత్రం ఏర్పాటుకు నిధులు మంజూరు చేసినందుకు గ్రామ ప్రజల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## జనయేత్రి ఫౌండేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులకు సన్మానం

*కనగల్, జనవరి 23 ప్రభాతవార్త*



జనయేత్రి ఫౌండేషన్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం మిర్యాలగూడలో జరిగిన కార్యక్రమంలో భాగంగా 296 సార్లు రక్తదానం చేసిన డాక్టర్ సంపత్‌కుమార్ చేతుల మీదుగా జనయేత్రి ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు గాదె నరసింహ, ఉపాధ్యక్షురాలు కంబాల శివలీల, కార్యవర్గ సభ్యులు దాసోజు కృష్ణమాచారి, ఎండి సులేమాన్, బూరెల కరుణాకర్, బడుగుల శ్రీనివాస్, రావుల సైదులు, కట్టెబోయిన శంకర్ యాదవ్, జోగు మల్లిఖార్జున్, కటకం శివలకు శాలువాలు, మెమొంటోలతో సన్మానించారు.

## ఆదర్శ మండలంగా డిండి: ఎమ్మెల్యే

డిండి, జనవరి 23, (ప్రభాతవార్త):




డిండి మండలాన్ని ఆదర్శ మండలంగా అభివృద్ధి చేస్తానని దేవరకొండ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం డిండి మండలం సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మాధవరం సునీత జనార్ధన్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భగీరథ ద్వారా గ్రామాల్లో సురక్షిత త్రాగునీటి అందించడం జరుగుతుందని అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు, పీఏసీయస్ చైర్మన్ తుం నాగార్జున్‌రెడ్డి, మాధవరం శ్రీనివాస్‌రావు, స్థానిక సర్పంచ్ మేకల సాయమ్మ, కాశన్న, ఎంపీటీసీలు, బుషిపాక వెంకటయ్య, ఏటి రాధిక, కృష్ణ, ఉపసర్పంచ్, నూకం వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకులు మల్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, చింతలపూడి బాస్కర్‌రెడ్డి, మేకల కాశన్న, గిరమోని శ్రీను, గుర్రం సురేష్, తిరుపతయ్య, ఈశ్వరయ్య, తండు చంద్రయ్య, తండు శ్రీను, రషీద్, రఫీ, బాసీద్, ఎంపీడీవో గిరి బాబు, ఏడిఏ బీరప్ప, సర్పంచులు ఎంపీటీసీలు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

పెన్‌పహాడ్, జనవరి 23, (ప్రభాతవార్త):



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, జిల్లా టీఆర్ఎస్ నాయకులు తూముల ఇంద్రసేనారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహిస్తున్న జిజేఆర్ కప్పు క్రీడల పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని, క్రీడల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## తులసిదాస్ మృతికి పలువురు నివాళులు

అర్వపల్లి, జనవరి 23, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన టీఆర్9 రిపోర్టర్ తులసీదాస్ ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్, జడ్పిటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజులు వేరువేరుగా సందర్శించి భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దానం సుజాత, యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షులు గోసుల విజయ్, వార్డు సభ్యులు, నాయకులు, కాటబత్తిని లక్ష్మీ, నర్సయ్య, బొడ్డు బయ్యన్న, జానయ్య, వెంకటేశ్, యల్లయ్య తదితరులు ఉన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు

### రవీంద్రకుమార్

డిండి, జనవరి 23, (ప్రభాతవార్త):

ప్రజల అవసరాలను తీర్చిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం డిండి మండలం చెరుకుపల్లి గ్రామంలో రూ.10 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే రవీంద్రకుమార్ శంకుస్థాపన చేశారు. అనంతరం ట్రాన్స్ పార్మర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలకు సమప్రాధాన్యత ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం, సునీతజనార్దన్‌రావు, రైతుబంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు,



పిఏసీయస్ చైర్మన్లు తుం నాగార్జున్‌రెడ్డి, మాధవరం శ్రీనివాస్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పేర్వాల జంగా రెడ్డి, వైస్ ఎంపీపీ గోరేటి పుల్లమ్మ, స్థానిక సర్పంచ్ ఏమిరెడ్డి, సుధామణి వెంకటరెడ్డి, మల్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, భగవంత రావు, గోరేటి వెంకటయ్య, బలుముల తిరుపతయ్య, ఎంపీటీసీ బుషిపాక వెంకటయ్య, ఎస్ఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన జూకంటి వెంకటేశ్

ఆలేరుటౌన్, జనవరి 23, (ప్రభాతవార్త):



పట్టణ కేంద్రానికి చెందిన బీజేవైఎం మాజీ పట్టణ అధ్యక్షులు జూకంటి వెంకటేష్ తన అనుచరులతో సోమవారం యాదగిరిగుట్ట గొంగిడి నిలయంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈసందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ చేస్తున్న సంక్షేమ పథకాలను ఆకర్షితులై టీఆర్ఎస్ పార్టీలో చేరామని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులు కంపెనీలను బడా కార్పొరేట్ వ్యక్తులకు దార దత్తం చేస్తుందని వాపోయారు. ఆలేరు లైట్ మోటర్ యూనియన్ అధ్యక్షులు మండల రామ్మూర్తితో పాటు పలువురు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, ఆలేరుటౌన్ యూత్ సెక్రటరీ జనరల్ భరత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 26 నుంచి క్రికెట్ టోర్నీ ప్రారంభం

డిండి, జనవరి 23, (ప్రభాతవార్త):

ఈ నెల 26 నుంచి డిండి మండలం కిష్టంపల్లిగేట్ వద్ద మండల స్థాయి క్రికెట్ టోర్నీ నిర్వహించనున్నారు. వరికుప్పల శేఖర్ ఆధ్వర్యంలో జరగనున్న టోర్నమెంట్‌లో ముఖ్య అతిథులుగా ఆదివాసి జాతీయ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ నేనావత్ కిషన్‌నాయక్ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ లాల్ నాయక్, డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, అతిథులుగా డిండి ఎస్ఐ సురేస్, తహశీల్దార్, ప్రశాంత్ ఎంపీడీఓ, గిరిబాబు వంగూర్ మండల ఎస్ఐ కురుమూర్తి కొర్ర కిషన్‌నాయక్ హాజరు కానున్నారు. వి. వెంకటేశ్, వి. సైదులు, వి. రాజు, ఓ సాయి, ఇ. రవి, వి. తిరుపతయ్య ఆర్గనైజర్లుగా వ్యవహరించనున్నారు. ఇతర వివరాలకు 7981950310, 9951034925, 9963232735, 9110522499 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు.

## కంటి వెలుగుతో అంధకారం దూరం

పెన్‌పహాడ్, జనవరి 23, (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంతో గ్రామాల్లో కంటి చూపు లోపించిన వారిలో అంధకారం దూరమవుతుందని సర్పంచ్ మామిడి వెంకన్న అన్నారు. సోమవారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో కంటి సమస్యలు ఉన్నా ప్రతి ఒక్కరూ ఈ కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నరేష్, ఉపసర్పంచ్ రణపంగ కనకమ్మ, సైదులు, వార్డు సభ్యులు మామిడి కృష్ణయ్య, మామిడి వెంకన్న, హెచ్చిఓ శ్రీనివాసులు, ఏఎన్ఎంలు నసీమా, సుజాత, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య వాదులపై దాడులను ఖండించాలి

ఆత్మకూర్ఎస్, జనవరి 23, (ప్రభాతవార్త):



ఉపాధ్యాయులు, ప్రజాస్వామిక వాదులు, అంబేద్కర్‌స్టులు, నాస్తికుల పైన మూక దాడులను అరికట్టాలని పివైఎల్ జిల్లా అధ్యక్షులు నల్లగొండ నాగయ్య అన్నారు. సోమవారం మతోన్మాదానికి ఫాసిజానికి వ్యతిరేకంగా ఆత్మకూర్ఎస్ మండల పరిధిలోని తుమ్మల పెన్‌పహాడ్‌లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీచర్లు హేతువాదుల ప్రజాసంఘాల నాయకులపై మతోన్మాదులు మూక దాడులు చేస్తున్నారు. భావ ప్రకటన స్వేచ్ఛ రాజ్యాంగం ఇచ్చిన హక్కు ఆ హక్కును కాపాడాల్సిన ప్రభుత్వం మౌనంగా ఉండడంశోచనీయం ఎవరైనా చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించిన మాట్లాడిన చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రజలందరికి బావ ప్రకటన స్వేచ్ఛ పరిరక్షణ మనందరి హక్కు భాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో పిడబ్ల్యూ కంచర్ల నర్సక్కటి పిటిఎఫ్ నాయకులు సుభాని, సర్పంచ్ ఎల్లాచారి, వసునూరి వెంకన్న, శ్రవణ్‌కుమార్, కానుగు శ్రీను, నల్గొండ శ్రీను, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగుండాలి

### శీలం సైదులు యాదవ్

మోతె, జనవరి 23, (ప్రభాతవార్త):



సమాజంలో ప్రతి ఒక్కరు భక్తి భావం కలిగి ఉండాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని తుమ్మగూడెం గ్రామంలో యాదవుల ఆరాధ్య దైవం ఎలమంచమ్మ దేవాలయంలోకు శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ శ్రీ ఎలమంచిలి తల్లి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ చల్లగా ఉండాలని, సుఖశాంతులతో బాగుండాలని, ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వారం ఎంపీటీసీ మేకల ఉపేంద్ర శ్రీనివాస్, గురు కృష్ణయాదవ్, సర్పంచ్‌లు ఇందిరా పురుషోత్తం రావు, నర్సి రెడ్డి, సొసైటి వైస్ చైర్మన్ పల్స్ మాల్సురగౌడ్, ఉప్పుల మధుయాదవ్, సతీష్‌యాదవ్, రాజుయాదవ్, నరేస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పాతగుట్ట ఆలయానికి బంగారు యజ్ఞోపవీతం బహుకరణ

యాదగిరిగుట్ట, జనవరి 23, (ప్రభాతవార్త):

యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారు పాతగుట్టకు దాత కొత్తపల్లి రామేశ్వరరావు 54 గ్రాముల బంగారం యజ్ఞోపవీతాన్ని బహుకరించారు. సోమవారం ప్రధానాలయంలో సూపరిడెంట్ సురేందర్‌రెడ్డికి అప్పగించారు. మొదటుగా దాత కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు.

# ప్రజారోగ్య సంరక్షణలో తెలంగాణ దేశానికే ఆదర్శం

నార్కట్‌పల్లి, జనవరి 23 (ప్రభాతవార్త)

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అములు చేస్తున్న పలు కార్యక్రమాలు దేశానికే ఆదర్శమని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.సోమవారం మండలంలోని గోపలాయిపల్లి గ్రామంలో కంటి వెలుగు రెండవవిడత కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.కంటి వెలుగు ద్వారా ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ అని అన్నారు.ముఖ్యమంత్రి కొత్త కకొత్త ఆలోచనా విధానాలతో దేశమంతా తెలంగాణ వైపు చూస్తుందని, మన రాష్ట్రంలాగే దేశమంతా అభివృద్ధి చెందాలనే కేసార్ లక్ష్యమని అందుకే జాతీయ స్థాయిలో మన తెలంగాణ మాదిరిగానే అభివృద్ధి చేసి చూపెడతామనే దేశ రాజకీ యాల్లోకి ప్రవేశిస్తున్నారని



అన్నారు.ప్రజారోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి సహాయనిధి, ఆరోగ్యశ్రీ,బాలింతలకు పిల్లలకు ఆంగన్ వాడీల ద్వారా పౌష్టికాహారాన్ని అంద జేయడం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత బిఆర్ఎస్‌దేనని ఆయన అన్నారు. గోపలాయిపల్లి గ్రామాభివృద్ధికి ఇప్పటికే 50 లక్షలె కేటాయించామని, గ్రామ పంచాయితీ భవనానికి 20 లక్షలు మంజూరు చేశామని అన్నారు.సిసి రోడ్ల నిర్మాణానికి 30 లక్షలు మంజూరు చేశామని త్వరలో పనులు ప్రారంభిస్తామని అన్నారు. నియోజక వర్గంలో అన్ని గ్రామాల్లో శరవేగంగా జరుగుతున్న గ్రామాల అభి వృద్ధిలో భాగంగా గోపలా యిపల్లిలో కూడా ఒక్క మట్టిరోడ్డు కూడా లేకుండా చేసే బాధ్యత తనదని ఆయన అన్నారు. కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, తహశీల్దార్ మురళి మోహన్, ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, సర్పంచ్ భద్రాచలం, స్థానిక నాయకులు మచ్చ ముత్యాలు, గ్రామ కార్యదర్శి, పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆత్మార్పణ దినోత్సవం

నార్కట్‌పల్లి, జనవరి 23 (ప్రభాతవార్త)



ఆర్యవైశ్య కుల దైవమయిన శ్రీశ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అగ్నిలో ఆహుతి అయి పరమేశ్వరునిలో ఐక్యమయిన పరమపవిత్ర దినోత్సవమైన మాఘ శుద్ధ పాడ్యమి రోజును ఆర్యవైశ్య కులస్తులు అత్యంత పవిత్రంగా జరుపుకుంటారు.మండల కేంద్రంలోని వాసవీ భవన్‌లో పట్టణ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారి విగ్రహానికి పంచామృతాభిషేకములు, సుగంధద్రవ్య,పుష్ప,ఫలాది అభిషేకములు, కనకాభిషేకములు నిర్వహించి అమ్మవారి జీవిత చరిత్రను స్మరించి ప్రత్యే పూజార్చనలు, హారతులు నిర్వహించారు.ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు ఇదుకుళ్ళ భిక్షమయ్య, దేవరశెట్టి నారాయణ, పసునూరి చంద్రశేఖర్, కర్నాటి శ్రీనివాస్ రమాదేవి, గంధ భాస్కర్ వాణి, నల్లగొండ గీత, అర్థం కృష్ణవేణి, దాచెపల్లి శ్రీదేవి, బండారు కవిత, బండారు శ్రీనివాసులు గీత,మంచికంటి రత్నావతి, రంగ ధనమ్మ, బండారు రమేష్ సంధ్య, కందగట్ల శ్రీనివాస్ పద్మ, సరాబు పద్మ, బండారు పద్మ, అర్థం కృష్ణవేణి,పసునూరి రాణి,అర్చకులు , పట్టణ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## వ్యక్తి ఆచూకీకై దర్యాప్తు

నార్కట్‌పల్లి, జనవరి 23 (ప్రభాతవార్త)



ఆదివారం వెలుగులోకి వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఘటనలో పోలసులు మృతుని శవంపై ఉన్న ఆనవాల గురించి వివరించి గుర్తు పట్టిన వారు తమను సంప్రదించాలని నార్కట్‌పల్లి పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలోని చెర్వుగట్టు గ్రామ శివారులోని మోటె లక్ష్మయ్య వ్యవసాయ పత్తి భూమి వెనకాల ఉన్న వెంచర్లో ప్లాట్ నెంబర్ 96 ముందు గుర్తు తెలియని వ్యక్తిని మరి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి అక్కడే కంప చెట్లు మరయు గడ్డితో ఆనవాలు తెలవకుండా దహనం చేయడానికి ప్రయత్నించారు.విషమం తెలుసుకున్న పోలీసు అధికారులు మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా వచ్చిన నివేదికలను వెల్లడిస్తూ సోమవారం వివరాలను తెలిపారు.సుమారు 30-35 సంవత్సరాల వయసు గల వ్యక్తి, బ్లూ కలర్ నైట్ ప్యాంటు, ఎరుపు రంగు చొక్కా దానిపై బ్రౌన్ కలర్ గీతలు కలిగి ఉన్నాయని, మృతదేహం పై ఎడమ చేతి మీద 'కావ్య', కుడి చేయిపై వృత్తాకారం ఉండి అందులో 'అమ్మ' అని వ్రాసి ఉందని, అదే విధంగా కుడి భుజంపై సూర్యుని ఆకారం కలిగి దానిలో 'ఓం' అని పచ్చబొట్లు ఉన్నాయని తెలిపారు.మృతుని గురించి వివరాలు తెలిసిన వారు నార్కట్‌పల్లి సిఐ కే.శివరాంరెడ్డి 9440795610, ఎస్సై బి.రామకృష్ణ 9440795635 చరవాణిలపై సంప్రదించాలని వారు తెలిపారు.

## క్రికెట్ టోర్నమెంటు ప్రారంభం

నార్కట్‌పల్లి, జనవరి 23 (ప్రభాతవార్త)



నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి కుమారుడు రేగట్టె దినేష్ కుమార్ రెడ్డి జ్ఞాపకార్థం సోమవారం మండలంలోని చెర్వుగట్టు మరియు గుమ్మళ్ళబావి నందు రేగట్టె దినేష్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంటును ఆయన ప్రారంభించారు.మండలంలోని యువత అధిక సంఖ్యలో పాల్గొని పోటలను విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్ల బాలకృష్ణ, వార్డు సభ్యులు, మాజి ధర్మకర్తలు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల్లో ప్రాజెక్టును పూర్తి చేస్తాం

**- సిఎం హామీ**

నార్కట్‌పల్లి, జనవరి 23 (ప్రభాతవార్త)



సాగు, తాగునీరందించే బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టును మూడు నెలల్లో పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు.సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నకిరేకల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడంతో పాటు, బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు పూర్తికి కూడా సరైన నిధులు కేటాయించాలని సిఎంను కోరడంతో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విజ్ఞప్తి మేరకు ప్రాజెక్టుకు నిధులు వెంటనే మంజూరు చేయాలని నీటి పారుదల శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.ఈ ప్రాజెక్టు పూర్తి అయినట్లయితే ఒక లక్ష ఎకరాలకు సాగు నీరు,109 గ్రామాలకు త్రాగు నీరు అందుతుందని ఎమ్మెల్యే లింగయ్య సోమవారం నాడు విలేకరులకు తెలిపారు.నకిరేకల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు కూడా మరిన్ని నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే కతజ్ఞతలు తెలిపారు.

## సబ్సిడీ రుణాలను సద్వినియోగపరుచుకోవాలి

**యువత స్వశక్తితో ఎదగాలి - ఎంపిపి**

నార్కట్‌పల్లి, జనవరి 23 (ప్రభాతవార్త)

నిరుపేదలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలను అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని నార్కట్‌పల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని అర్హులైన 33 మంది లబ్ధిదారులకు మంజూరైన సబ్సిడీ రుణపత్రాలను అందజేసి మాట్లాడారు.నిరుద్యోగ యువత స్వశక్తితో ఎదగాలని ప్రభుత్వం సబ్సిడీ రుణాలను అందజేస్తుందని అన్నారు.ఈ రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా పురోగతి సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, తొండల్‌వాయి సర్పంచ్ బింగి కొండయ్య, ఉప సర్పంచ్ చింత సుధాకర్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అల్పాహారం అందజేత

నకిరేకల్ , జనవరి 23 (ప్రభాతవార్త)




నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న 10 వ తరగతి విద్యార్థులకు మరియు పాఠశాలకు చెందిన 5-8వ తరగతి వరకు మొత్తం 72 మంది విద్యార్థులకు పట్టణానికి చెందిన లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ స్టైన్నియల్ డిస్ట్రిక్ 320ఈ ఆధ్వర్యంలో యన్నం శ్రీనివాస్ తమ తండ్రి జన్మదినం సందర్భంగా విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు.విద్యార్థులకు అల్పాహారాన్ని అందజేసిన కల్బ్ సభ్యులకు పాఠశాల యాజమాన్యం కతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మారిడి చంద్ర శేఖర్ శెట్టి, కల్బ్ సభ్యులు కందాల వెంకట్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉష, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు కల్బ్ సభ్యులు హాజరయ్యారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించాలి

**- సీడీపీవో గంధం పద్మావతి**

తిరుమలగిరి సాగర్, జనవరి 23, (ప్రభాతవార్త):



విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించాలని ఐసీడీఎస్ సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. సోమవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్, కస్తూరిబాగాంధీ పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యార్థులు, మహిళలపై జరుగుతున్న దాడులు, బాలికలపై లైంగిక వేధింపులు, హత్యలు, అత్యాచారాలు తదితర వాటిపై ఆమె విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు సరైన సమయంలో మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అత్యవసర సమయంలో 1098, 181, 100 నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో నాగమణి, విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు రమణ, కళావతి, పుష్ప, రూన్సీ, శ్వేత, సుల్తాన, కృష్ణవేణి, విమల, పుష్పలత, మధుసూదన్, వినయ్‌కుమార్, పార్వతమ్మ, సునిత, ప్రమీల తదితరులు ఉన్నారు.

## మల్లమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన ఎంపి బడుగుల

పెద్దవూర, జనవరి 23 (ప్రభాతవార్త):

నాగార్జునసాగర్ నియోజకవర్గ యాదవ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నడ్డి బాలరాజుయాదవ్ గారి అమ్మమ్మ మల్లమ్మ ఇటీవల మరణించారు. ఈ రోజు వారి స్వగ్రామం పెద్దవూర మండలం, నాయినవానికుంట నందు దశదిన కార్యక్రమానికి హాజరై కీ.శే మల్లమ్మ చిత్రపటానికి ఘటించి కుటుంబ సభ్యులను ఎంపి బడుగుల లింగయ్యయాదవ్ పరామర్శించారు.

## నాలుగు గ్రామాల శివార్లను గుర్తించి హద్దులు నిర్వహించాలి

వలిగొండ (ప్రభాతవార్త):

మండలంలోని వెంకటాపురం, ఆరూర్, గంగాపురం, లింగరాజపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 41ని చేసి హద్దులు నిర్వహించాలని కోరుతూ వెంకటాపురం మాజీ సర్పంచ్ కొత్త వెంటేశ్వర్, సోమవారం కలెక్టర్ వెమెలా సత్పతికి వనితిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, మల్లేశం, సత్తయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రాన్ని ప్రారంభించిన కస్తూరి చరణ్

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 23 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలం గుడిమల్కాపురంలో అంగన్‌వాడి కేంద్ర భవనానికి పక్కా భవన నిర్మాణం కోసం కస్తూరి ఫౌండేషన్ సమకూర్చిన రూ.5 లక్షల నిధులతో నిర్మించిన అంగన్‌వాడి భవనాన్ని సోమవారం ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి కస్తూరి ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ముఖ్యంగా అంగన్‌వాడి కేంద్రాలు, కస్తూరిబా గాంధీ పాఠశాలల బలోపేతం కోసం పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు మన్నె పుష్పలత చిత్రసేనారెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ మంజువాణి, వీరమల్ల కార్తీక్, ఎస్‌ఎంసి చైర్మన్ నజీర్, అంతటి ధన్‌రాజ్, కోతులాపురం సర్పంచు పొట్ట సత్యం, మల్లారెడ్డి, కొండ పద్మ శ్రీను, సిడిపిఓ శైలజ, కొప్పు రామకృష్ణ, నాయకులు ఊడుగు నాగరాజు, సాయబ్, ఏనుగు బుచ్చిరెడ్డి, పౌండేషన్ సభ్యులు నరేందర్‌రెడ్డి, మహేష్, నవీన్, మల్లేశం, జాంగీర్, శివ, సందీప్, తిరుమలేష్, రాజు, కిషోర్, విరమల్ల నవీన్, రమేష్ తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

బీబీనగర్, జనవరి 23 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన కాడిగళ్ల మల్లేశం అనార్యోంతో బాదపడుతున్న విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీలత చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం పరమార్శించి ఆ కుటుంబానికి సమకూర్చిన రూ.10 వేల ఆర్థిక సహాయంను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ చీర ఐలయ్య, మండల మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ములగరం పాండు, వార్డు సభ్యులు మంద బాబు, గ్రామశాఖ కార్యదర్శి చిన్నగల్ల అశోక్, ఏర్పుల ముతాయలు, కాడిగళ్ల బాబురావు, చిన్నగళ్ల నరేందర్, ఏర్పుల ప్రేమ రాజ్ తదితరులున్నారు.

## గ్రామాల అభివృద్ధికి పరిశ్రమల యాజమాన్యం తోడ్పాటు అభినందనీయం

బీబీనగర్, జనవరి 23 ప్రభాతవార్త



గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పాటు పరిశ్రమల యాజమాన్యాలు తోడ్పాటు అందించడం అభినందనీయమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తాలు అన్నారు. స్థానిక మేజర్ గ్రామ పంచాయతీలోని సాయిరాం కంపనీ యాజమాన్యం బీబీనగర్ పట్టణంలో మౌళిక వసతుల కల్పన కోసం తమ కంపెనీ నుంచి సిఎస్ఆర్ ఫండ్స ద్వారా రూ.12 లక్షల చెక్కును బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్‌గుప్తాలకు కంపెనీ యాజమాన్యం తనపున జిఎం శ్రీనివాస్, ఎజిఎం ప్రసాద్ రాజులు సోమవారం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్, ఉప సర్పంచు దస్తగిరి, వార్డు సభ్యులు బెండ ప్రవీణ్, సామల వేణు, నెల్లుట్ల శ్రీశైలం, మంగ లింగేష్, గోరుకంటి నరేష్ తదితరులున్నారు.

## సిపిఐ బలోపేతం కోసం పాటుపడాలి

చౌటుప్పల్, జనవరి 23 ప్రభాతవార్త



ప్రజా సమస్యలపై సిపిఐ నిరంతర ఉద్యమాలను నిర్వహిస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్లుయు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డిలు అన్నారు. స్థానిక సిపిఐ మండల కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ముందుకు సాగుతూ పార్టీ బలోపేతం కోసం పాటపడాలన్నారు. ప్రజా సమస్యలపై భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ చేపట్టి ముందుకు సాగాలన్నారు. గ్రామ గ్రామాన సిపిఐని మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, ఉడత రామలింగం, దాసరి అంజయ్య, కొండూరి వెంకటేశం, బద్దుల సుధాకర్, నీళ్ల భిక్షపతి, దాసరి యాదయ్య, గుండెబోయిన భాస్కర్ తదితరులున్నారు.

## సోషల్ ఆడిట్‌కు సహకరించాలి

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 23 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలంలో ఇజిఎస్ పథకంలో చేపట్టిన పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించడం జరుగుతుందని ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోషల్ ఆడిట్ సమన్వయ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాతడుతూ రేపటి నుంచి సోషల్ ఆడిట్‌పై ఆడిట్ టీమ్స్ వారు పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాములు, ఎంపిఓ నరసింహారావు, ఎపిఓ ప్రశాంతి, ఈసి లహరి, ఎస్ఆర్‌పి, డిఆర్‌పిలు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టె ంట్లు తదితరులున్నారు.

## జర్నలిస్టు కుటుంబానికి పరామర్శ

తిప్పర్తి,23,జనవరి,ప్రభాతవార్త:



జర్నలిస్టు నీలా హరికుమార్ కుటుంబానికి పరామర్శ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చకిలం అనిల్ కుమార్ మండల కేంద్రానికి చెందిన నీల హరికుమార్ జర్నలిస్టుగా,ఎల్ఐసిఏజెంట్‌గా చేస్తూ ఇటీవల అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనిల్‌కుమార్ సోమవారం జర్నలిస్టు హరికుమార్ నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,హరికుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఉధ్యమ సమసమయంలో ఇద్దరు సోదరులు తన వెంట తిరిగేవారని ప్రజలలో ఉంటూ తిరిగేవారని,ప్రజలలో ఉంటూ మంచి పేరు తెచ్చుకున్న హరికుమార్ ఈ రోజు మన మద్యలేకపోవడం బాధాకరం అని అనిల్‌కుమార్ ఈ సందర్భంగా అన్నారు. అనంతరం కార్యకర్తలతో కలిసి తెలంగాణ ఉధ్యమకారుడు జాకటి ఆనంద్ నూతనంగా మెడికల్ షాపు ప్రారంభించిన సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజి మండల అధ్యక్షుడు సిరసవాడ సైదులు,నల్లగొండ మున్సిపల్ కోఆప్షన్ పల్లె రంజిత్ కుమార్, కన్నారావు, యాదగిరిరావు, వెలుగుపల్లి శ్రీనివాస్,ఫిరోజ్‌ఖాన్, వనపర్తి కొండయ్య, మహ్మద్ రఫీ, నాగరాజు, ఆంజనేయులు, నీలారాజు,తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమలకు పిల్లలను దూరంగా ఉంచాలి

**: గంపా నాగేశ్వర్‌రావు**

చౌటుప్పల్, జనవరి 23 ప్రభాతవార్త



చదువుకునే పిల్లలను సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంచాలని ప్రముఖ అంతర్జాతీయ మోటివేటర్ గంపా నాగేశ్వర్‌రావు అన్నారు. చౌటుప్పల్‌లోని ట్రినిటీ పాఠశాల ఆద్వర్యంలో సోమవారం ఎంఎంఆర్ పంక్షన్ హాల్‌లో విద్యార్థులపై సామాజిక మాధ్యమాల ప్రభావం అన్న అంశంపై అవగాహన కల్పించారు. ఈ సదస్సును రాష్ట్ర మున్సిపల్ చాంబర్స్ చైర్మన్ వెన్‌రెడి రాజుతో కలిసి ప్రారంభించిన అనంతరం విద్యార్ధులకు, వారి తల్లిదండ్రులకు సామాజిక మాధ్యమాలపై అవగాహన కల్పించారు. సామాజిక మాద య్యమాలతో పిల్లలు ఏ విధంగా చెడిపోతున్నారు అన్న అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కృష్ణారావు, డైరెక్టర్ మంజుల, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాలు

బీబీనగర్, జనవరి 23 ప్రభాతవార్త



బీబీనగర్ మండలంలో కంటి వెలుగు శిబిరాలు కొనసాగుతున్నాయి. సోమవారం స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన కంటి వెలుగు శిబిరంలో జిల్లా ఆర్యవైశ్య మమాసభ అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్ సందర్శించి కంటి పరీక్షలను నిర్వహించుకున్నారు. వయస్సులో వచ్చే శుక్ల పటాల పరిశీలన, రీడింగ్ గ్లాసెస్ లాంటివి తక్షణమే ఇస్తూ ప్రజలకు మేజర్ సమస్యలపై ఇచ్చేటటువంటి కంటి అద్దాలు, కంటి పరీక్ష పూర్తయిన 3 రోజుల్లో ప్రజలకు గ్రామ పంచాయతీ వద్దనే అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డాక్టర్లు యాదగిరి, శేఖర్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడి టీచర్లు తదితరులున్నారు.

## సుబాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలు

తిప్పర్తి,23,జనవరి,ప్రభాతవార్త:



సుబాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు తిప్పర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు.నేతాజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యా యురాలు చివనేని వెంకటమ్మ మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో నేతాజి కీలక పాత్ర పోషించారని, స్వయంగా భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటుచేసి బ్రిటిష్‌వారికి వ్యతిరేకంగా పోరాటం చేసి 11సార్లు జైలుకు వెళ్లారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు చిటుప్రోలు సదానందం, భిక్షపతి, మంజులతారెడ్డి, జ్యోతి, హెమీమా, అంజలీదేవి,శుభాషిణి, అంతయ్య , తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్రామాల నూతన కమిటీ ఎన్నిక

**హాలియా, ప్రభాతవార్త జనవరి 23:** కాంగ్రెస్ పార్టీ గ్రామాల నూతన కమిటీని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి అధ్వర్యంలో సోమవారం అనుముల మండలంలోని రామడుగు, శ్రీనాథపురం, పాలెం గ్రామాల్లో ఎన్నుకున్నారు. ఈసందర్భంగా రామడుగు అధ్యక్షులుగా మండది సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాక్షులుగా నాగేళ్ల శంకరయ్య, చెన్నబోయిన శ్రీను, ప్రధాన కార్యదర్శిగా అవుల యాదయ్య, సంయుక్త కార్యదర్శిగా చెదరువెల్లి శంకర్, నలహాయ కార్యదర్శిగా గద్దల ఏడుకొండలు, ప్రచార కార్యదర్శిగా కొలగోట్ల బిక్షారెడ్డి, కోశాధికారిగా నిమ్మల ప్రవీణ్‌రెడ్డి, శ్రీనాధపురం గ్రామ అధ్యక్షులుగా బీక్షకంటి మహేష్, ఉపాధ్యాక్షులుగా మద్దెల శ్రీనయ్య, కాళం రాకేష్‌రెడ్డి, కలసాని సైదులు,యాదవ్, చింతకయాల సంతోష్, పందుల శ్యర్, ప్రధాన కార్యదర్శి పేర్ల కొండల్, కోశాధికారి సంద్రాల



రాజశేఖర్‌యాదవ్, ప్రచార కార్యదర్శి పెరుమాళ్ల మహేష్, అధికార ప్రతినిధి బీమల సుధీర్‌కుమార్, కార్యదర్శులు నర్సింగ్ పెద్దులు, కొండ అభికుమార్, గుంటోజు సూర్యనారాయణ, కలసాని సతీష్‌యాదవ్, మహిళా అధ్యక్షురాలు మద్దెల పుష్పలత, కన్వీనర్ మద్దెల రత్నకుమారి, పాలెం అధ్యక్షులుగా కట్టబోయిన కృష్ణమూర్తి, ఉపాధ్యాక్షులుగా కట్నం నాగయ్య, జిల్లా శ్రీను, ప్రధాన కార్యదర్శి లట్టుపల్లి భీమయ్య, కోశాధికారి కట్నం సైదులు, సహాయ కార్యదర్శి సండాల రామూర్తి, కార్యదర్శి వెంకటేశ్వర్లు, అదే విధంగా యూత్ కాంగ్రెస్ పాలెం అధ్యక్షులుగా బూరుగు సందీప్, ఉపాధ్యాక్షులుగా కట్నం అంజనేయులు, గంగినేని సురేష్, ప్రధాన కార్యదర్శి కాట్నం సైదిబాబు, కోశాధికారి బొడ్డుపల్లి నవీన్, సహాయ కార్యదర్శి కందుల అంజయ్య, కార్యదర్శి శివ, రామడుగు యూత్ కాంగ్రెస్ గద్దెల వంశీ, శ్రీనాథపురం కొండ మధు, ఉపాధ్యాక్షులుగా సండాల రాజేష్, కొండ నాగరాజు, వరుణ్, ప్రధాన కార్యదర్శిగా పేర్ల శ్రీకాంత్, ప్రచార కార్యదర్శి కలసాని నాగరాజుయాదవ్, కోశాధికారి పిట్టల నరేష్ తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు యడవల్లి నరేందర్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, కుందూరు రాజేందర్‌రెడ్డి, సైదిరెడ్డి, అనంతరెడ్డి, భానుచందర్‌రెడ్డి, నకిరేకంటి సైదులు, సత్తయ్య, శ్రీనివాస్, నాగిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, భీమల కోటయ్య, మల్‌రెడ్డి వెంగల్‌రెడ్డి, కాలం కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, పందుల సత్యనారాయణ, కొండ కొండల్, విడియాల సత్యం, కాట్నం లక్ష్మయ్య, హనుమయ్య, రాఉల మల్లయ్యయాదవ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**హాలియా, ప్రభాతవార్త జనవరి 23:**



హాలియా మున్సిపాలిటీలోని అకాంక్ష ఉన్నత పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గవర్నర్‌గద సాహితీ, ముఖ్యమంత్రిగా ఎస్.కె. ముజామిల్, ఉప ముఖ్యమంత్రిగా నిత్య,దీవెన, విద్యాశాఖ మంత్రిగా కె.నందిని, హోంమంత్రిగా ప్రజ్వల్, కలెక్టర్‌గా ప్రమోద్, డీఈవోగా నందిని, కరస్పాండెంట్‌గా చాతుర్య, ప్రధానో పాధ్యాయులుగా లక్ష్మీప్రసన్నలు వ్యవహరించారు. అనంతరం విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్‌రావు, డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, ప్రధానోపాధ్యాయులు మోదాల రవీందర్, వైస్ ప్రిన్సిపాల్ మహ్మద్ కరీం, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా యువకుడు మృతి

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:** ట్రాక్టర్ అదుపుతప్పి యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి పెద్ద రావులపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. పోలీసుల, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కప్ రాయిపల్లి గ్రామానికి చెందిన మన్నే కృష్ణయ్య రెండో కొడుకు మన్నే శ్రీనాథ్(21) ట్రాక్టర్ డ్రైవర్ అదే గ్రామానికి చెందిన పోషమోని గణేష్ ట్రాక్టర్ నడుపుతూ ఉండేవాడు, కాగా ఆదివారం పెద్ద రావులపల్లి గ్రామంలో మట్టిలోడు నింపేందుకు అని వెళ్లి పని ముగించుకుని తిరిగి రాత్రి 11 గంటల సమయంలో పెద్ద రావులపల్లి నండిడ వస్తున్న క్రమంలో రగామ శివారులో ట్రాక్టర్ అదుపు తప్పి రాయి ఎక్కడంతో గుంటలోకి ఎవళ్లి బోల్తాపడడంతో శ్రీనాథ్ ట్రాక్టర్ కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. అటుగా వెళుతున్న ట్రాక్టర్ డ్రైవర్లు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ సైదిరెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహానికి పంచనామా నిర్వహించి అనంతరం పోస్ట్‌మర్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## కోర్టు అదేశం ఉన్న అచరణ సున్నాః
## రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి

**హాలియా, ప్రభాతవార్త జనవరి 23:** పంగవానికుంటలో రోడ్డుని అక్రమణ చేసి అడ్డుగా గులకరాళ్లని వెంటనే తొలగించాలని కోర్టు అదేశాలు ఇచ్చిన పంచాయతీ అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అదేశాల ఉన్న అచరణ శూన్యంగా వ్యవహరిస్తున్నారని తక్షణమే ఏంపీవోపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కూన్‌రెడ్డి నాగిరెడ్డి డిమాండ్ చేశారు. హాలియాలో ఎంపీడీవో కార్యాలయం ముందు సంవత్సరం నుండి పోరాటం చేస్తూ కోర్టు అదేశాలు తీసుకొచ్చినా బాట క్లీనయర్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏంపీవో విధానాలను నిరిస్తూ అమరణ నిరాహార దీక్ష చేస్తున్న చెన్ను గోవిందరెడ్డి చెన్ను అరుణల దీక్ష శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ పంచాయతీ అధికారులు ముడుపులను ఆశిస్తూ న్యాయంగా



పోరాడుతున్న వారికి పని చేయకుండా అక్రమణదారులకు మద్దతినిస్తూ డీపీవోకు, డీఎల్‌పీవోకు తప్పుడు సమాచారం ఇస్తూ ఈబాట పంచాయతీ పెద్దదిగా చేసిన పంచాయతీ అధికారి పంచాయతీ కార్యదర్శులపై తక్షణమే చర్యలు తీసుకోని ఈసమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వారికి సంఘీభావంగా సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు, ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు వరలక్ష్మి, సారమ్మ ఉన్నారు.

## గ్రామపంచాయతీ భవన నిర్మాన శంకుస్థాపన

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:** భూదాన్ పోచంపల్లి మండలంలోని అంతమ్మగూడెం గ్రామంలో సోమవారం ఎంజిఎన్ఆర్ఎస్ నిధులు రూ.20లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవన శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని, అనంతరం ఆయన మాట్లాడుతూ.. భువనగిరి నియోజకవర్గంలో పోచంపల్లి మండలం అభివృద్ధి ముందుందని, అభివృద్ధి ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి సహకారంతోనే సాధ్యమైందని. మండల అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే సహకారం మరువవందని ఆయన తెలిపారు. గ్రామాలలో



మిగిలి ఉన్న మౌళికవస్తులు త్వరలోనే పూర్తి చేసి ఎందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పాక వెంకటేష్‌యాదవ్, సర్పంచ్ వస్పరి పారిజాత మహేష్, ఎంపీటీసీ రావుల శ్రీదేవి శేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ గుమ్మి స్వప్న నరేందర్‌రెడ్డి, ఏఈపీఆర్ వెంకటేష్, కోఆప్షన్ భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిపై చర్యలు తీసుకోవాలి

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో సోమవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ ముఖ్యఅతిథిగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతుల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన పిఏసిఎస్‌లో పాలకులకు అవినీతి అడ్డాలుగా మారాయని అన్నారు. వెంటనే జాలూరులో జరిగిన రూ.40లక్షల అవినీతిపై విచారణ జరిపి బాధ్యులపై 10 రోజుల్లో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం పార్టీ ప్రత్యక్షంగా ఆందోళన చేపడుతామని ఆయన డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, మండల కార్యదర్శి వర్గసభ్యుడే కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు, అందెల జ్యోతి, నెలకంటి జంగయ్య, కందుకూరి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకం

**హాలియా, ప్రభాతవార్త జనవరి 23**



స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అనుముల మండలం చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసా వెంకన్న అన్నారు. సోమవారం పాఠశాలలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ 126వ జయంతిని ఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్యం కోసం ధైర్య సాహసాలతో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప అదర్శమైన దేశభక్తుడు నేతాజీ అని అన్నారు. నేటి విద్యార్థులు అయన జీవితాన్ని స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అకురాతి అమృతయ్య,పల్‌రెడ్డి నిర్మల, మందా సైదులురావుగౌతమ్, వద్యా సునీత, గార్లపాటి శ్యామలాదేవి, తీగల మల్లీఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## అడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలిః సీడీపీవో

**హాలియా, ప్రభాతవార్త జనవరి 23:**



అడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలని ఒక లక్ష్యం ఏర్పరుచుకోని ధైర్యం ముందుగు వెళ్లాలని సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. సోమవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా హాలియా జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని బాలుర, బాలికలకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ప్రతి ఒక్క బాలికకరాటే నేర్చుకోవాలని, సోషల్ మీడియా అనవసరపు విషయాలకు దూరంగా ఉండాలని, చదువే లక్ష్యంగా ఉమందుకు సాగాలని తెలియజేశారు. అదే విధంగా 18 సంవత్సరాలు నిండకుంగా వివాహం చేసుకోకూడదని దాని వల్ల కలిగే నష్టాలను వివరించారు. అనంతరం వ్యాసరచన పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి మొదటి, రెండవ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో షీటీ ఎస్.ఐ. వెంకట్‌రాంరెడ్డి, బిక్షం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణామూర్తి, సూపర్‌వైజర్ రమాదేవి, సరిత, నాగమణి, విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్స్ వజ్రమ్మ, విజయ, ఆశా వర్కర్లు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం

**హాలియా, ప్రభాతవార్త జనవరి 23:** వాసవిమాత ఆత్మార్పన దినోత్సవాన్ని హాలియా వాసవి క్లబ్ గ్రేటర్ అధ్వర్యంలో సోమవారం హాలియాలోని షిరిడీ సాయిమందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వాసవి మాత అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బచ్చు సతీష్, సెక్రటరీ సముద్రాల అరవింద్, కోశాధికారి నేలంటి శ్రీధర్, జోన్ చైర్మన్ కొండూరు శోభన్‌బాబు, డిస్ట్రిక్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొత్తమాసు శ్రీనివాస్, కొత్తమాస్ రమేష్, అర్యవైశ్య సంఘ నాయకులు రామలింగయ్య, చిట్టిపోలు రంజిత్, పాలిశెట్టి మహేష్, బచ్చు కొండల్, విశ్వనాథ్, కొత్తూరు రామయ్య, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌తోనే రైతుల సమస్యలు పరిష్కారం: మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ ఖాసీం

మాడ్గులపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:

బిఆర్ఎస్‌తోనే రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ ఖాసీం అన్నారు. సోమవారం డైరెక్టర్‌గా పదవీ ప్రమాణం చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. 60ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను సఫలం చేయడం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ చావు నోట్లో తలను పెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాదించారన్నారు. ఉన్నత విద్యావంతుడైన షేక్ ఖాసీం విద్యార్థి నాయకుడిగా, రాజకీయ ప్రస్థానం ప్రారంభించి త్రిపురారం మండల టిఆర్ఎస్ పార్టీ విద్యార్థి, యువజనసంఘం విద్యావంతుల వేదిక అధ్యక్షుడిగా ఉస్మానియా యూనివర్శిటీ ఉద్యమకారుడిగా పనిచేసి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి టిఆర్ఎస్ పార్టీలో పూర్తి స్థాయిలో గ్రామంలో ఉంటూ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేశారు. తనపై నమ్మకంతో మార్కెట్ డైరెక్టర్‌గా నియమించిన పార్టీ పెద్దలకు, స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్‌తో పాటు కృషి చేసిన ప్రతి ఒక్కరికి షేక్ ఖాసీం కృతజ్ఞతలు తెలియజేశారు.

## చలకుర్తి నవోదయలో ఘనంగా సుభాష్‌చంద్రబోస్ జయంతి ఉత్సవాలు

మాడ్గులపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:

జవహర్ నవోదయ విద్యాలయం చలకుర్తి క్యాంప్ నల్లగొండ జిల్లాలో సుభాష్‌చంద్రబోస్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసంధర్భంగా పలు విద్యార్థులు, అద్యాపకులు మరియు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ స్వర్ణలత మాట్లాడుతూ సుభాష్‌చంద్రబోస్ వ్యక్తిత్వాన్ని గురించి, స్వాతంత్ర్య సాధనలో వారి పాత్రను గురించి వివరించారు. ఈకార్యక్రమంలో పిజిటి కుల్దీప్‌సింగ్ పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

నేరేడుచర్లరూరల్ జనవరి 23 ప్రభాతవార్త

రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టనున్న తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం కెసిఆర్ పాత పెన ్షన్ విధానాన్ని అమలుచేయాలని పదవీ విరమణ పొందిన పలువురు ఉద్యోగులు కోరుతున్నారు. రైతుబంధు, రైతురుణమాఫీ, రైతులకు బీమాసౌకర్య ం, ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మి, అర్హులకు డబల్ బెడ్‌రూం ఇండ్లులాంటి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్న కెసిఆర్ ప్రభుత్వం పెన ్షన్ విధానాన్ని అమలు చేసి కనీస పెన ్షన్ సౌకర్యాన్ని అందించాలని కోరుతున్నారు. సు ప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పులో పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభభుత్వాలకు సలహా ఇచ్చి ంది. ప్రభుత్వం 2023లో ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో పాత పెన్షన్ విధానాన్ని ఆరోగ్య సౌకర్యాలను కల్పించాలని ఉద్యోగులు కోరుతున్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ సునాయాసంగా అధికారంలోకి రావడానికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పదవీ విరమణ పొందిన ఉద్యోగ సంఘాలు కోరుతున్నారు.

## ఘనంగా వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం

మట్టంపల్లి జనవరి 23 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినర్సింహాస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో సోమవారం వారి కులదైవం శ్రీవాసవి కన్యకాపరమేశ్వరిమాత ఆత్మార్పణ దినోత్సవాన్ని వాసవిమాత దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, విశేష అర్చనలు, కుంకుమార్చన, పారాయణం తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్రం ఉపాధ్యక్షులు కాశీవిశ్వనాధం, ప్రధాన కార్యదర్శి గెల్లి విద్యాసాగర్, కార్యదర్శి వంగవీటి వేణుగోపాల్‌రావు, రామయ్య, సతీష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## అడపిల్లలపై వివక్షత తగదు: సిడిపిఓ మమత

మిర్యాలగూడ క్రైం, జనవరి 23 ప్రభాతవార్త

అడపిల్లలపై వివక్షత తగదని మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ సిడిపిఓ మమత అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలం గూడూరు ప్రాథమిక పాఠశాలలో అంతరాజతీయ బాలికాదినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ 18ఏళ్లు లోపు బాలికలకు వివాహాలు చేయరాదని, బాలురతో సమానంగా చదివించాలన్నారు. అక్రమ దత్తత, భ్రూణ హత్యలు, బాలికల అక్రమ రవాణాకు పాలపడితే కఠిన చర్యలు తపవన్నారు. సూపర్‌వైజర్ రాధిక, ప్రధానోపాధ్యాయులు ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యాయులు వనజ, పారవతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి: మంత్రి

త్రిపురారం/ నిడమనూర్ జనవరి 23 ప్రభాతవార్త



రైతులకు నాణ్యమైన, మెరుగైన సేవలందించే సహకార సంఘాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం పిఎసిఎస్ నిధులతో నిర్మించిన వ్యాపార వాణిజ్య సముదాయ భవనం, గోదాములను డిసిసిబి చైర్మన్ గొంగడి మహేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులకు విత్తనాలతో పాటు ఎరువులు, క్రిమిసంహారక మందులు, పంట రుణాలు అందించడంతో పాటు పంట కొనుగోళ్లను సైతం చేపట్టిన సహకార సంఘాలకు రైతులు అండగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, ఎంఎల్‌సి ఎంసి కోటిరెడ్డి, ఎమ్మెల్యేలు నోముల భగత్, నల్లమోతు భాస్కర్‌రావు, ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్, జడ్‌పి వైస్‌చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపిపి అనుముల పాండమ్మ, జడ్‌పిటిసి ధనావత్ భారతి, ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, డిసిసిబి డైరెక్టర్లు ధనావత్ జయరాంనాయక్, ఇరిగినేని అంజయ్య, మాజీ ఎంపిపి హన్మంతరావు, ప్యాక్స్ చైర్మనులు విజయ్‌భాస్కర్, వెంకట్‌రెడ్డి, ఇసిఓలు నరస్వయ్య, బుచయ్య, వెంకట్‌రెడ్డి, నాయకులు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పశువుల పట్ల జాలి, దయ కలిగి ఉండాలి

మట్టంపల్లి జనవరి 23 ప్రభాతవార్త



నిత్యం మనతో ఉంటూ మనకు మేలు చేస్తున్న పశువుల పట్ల జాలి, దయ కలిగి ఉండాలని వాటికి ఎప్పుడు హానితలపెట్టకూడదని జిల్లా పశువైద్యాధికారి బి.శ్రీనివాసరావు అనా ్నరు. సోమవారం జంతు సంక్షేమ పక్షోత్సవాలలో బాగంగా మండలంలోని పెదవీడు జిల్లాపరిషత్ హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మన మద్య జీవిస్తున్న జంతువుల పట్ల మనం ఎలా మెలగాలి, వాటి సంరక్షణకు మనం ఏం చేయాలి పలు అంశాలపై ఆయన మాట్లాడారు. మనతో సమానంగా బతికే అవకాశాన్ని పశువులకు కల్పించాలని, వాటికి అనునిత్యం రక్షణ కల్పించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పశువులరక్షణ పట్ల ఎలా మెలగాలి అనే పలు అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మండల పశువైద్యాధికారి శంకర్, ఎంపిటిసి వెంకటరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు పరీక్షల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

త్రిపురారం, జనవరి 23 ప్రభాతవార్త

అందతవ నివారణ కొరకు ప్రభుతవం చేపట్టిన 2వ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రభుతవ మార్గపాదర్శకాలకు అనుగుణంగా నిరవహించాలని జిల్లా వైద్య అరోగ్యశాధికారి డాక్టర్ ఎ.కొండల్‌రావు అన్నారు. సోమవారం మండలకేంద్రంతో పాటు రాగడపలో నిరవహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను అయన పరిశీలించారు. అయన వెంట డిప్యూటీ డిఎంహెచ్ఓ కేసా రవి, వైద్యాధికారి డాక్టర్ అర్.శంకర్, టీమ్ లీడరు్ల తావునాయక్, లక్ష్మినారాయణ, వైద్యా అరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మిర్యాలగూడ రూరల్:మిర్యాలగూడ మండలం అలగడప ప్రాథమిక అరోగ్యకేంద్రంలో సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా వైద్య అరోగ్యశాఖాధికారి డాక్టర్ కొండల్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కంటివెలుగు నిరవహణలో ఎలాంటి పొరపాటు్ల లేకుండా చూడడంతో పాటు రోగులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. అయన వెంట డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ కేస రవి, డాక్టర్ హమీద్‌లున్నారు.



## క్రీడలతో మానసిక ఉల్లాసం : ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ క్రైం, జనవరి 23 ప్రభాతవార్త



క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం పొందవచ్చని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా టిఎన్‌జిఓఎస్ అధ్వర్యంలో ఉద్యోగులకు ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను అయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, టిఎన్‌జిఓఎస్ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రవణ్‌కుమార్, కిరణ్‌కుమార్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చంద్రారెడ్డి, హబీబ్, మిర్యాలగూడ అధ్యక్ష, కార్యదర్శులు టి.సైదులుగంగపుత్ర, మధుసూదన్‌చారి, రాయణసావమితో పాటు చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఛాయ్ క్లబ్‌ను ప్రారంభించిన బిజెపి నాయకులు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలో ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన పల్లె ప్రసాద్‌గౌడ్ సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన ఛాయ్ క్లబ్‌ను బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్‌గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బిజెపి రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణగౌడ్, బిల్యా తండా సర్పంచ్ నాయక్, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యాక్షులు గోనె స్వరూప, సీనియర్ నాయకులు శత్రునాయక్, జక్కుల వెంకటేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్‌యాదవ్, ఆలేరు అసెంబ్లీ బిజెవైఎం కన్వీనర్ నరేందర్ నాయక్, మండల మైనారిటీ మోర్చా అధ్యక్షులు చాంద్ పాషా, మండల యువ మోర్చా అధ్యక్షలు ప్రవీణ్, మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శి మేకల పాండుయాదవ్, ర్యాకాల రమేష్, కానుగంటి భాస్కర్, ఎ.భాను తదితర నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాల తనిఖీ చేసిన ఎంపీపీ

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సోమవారం ఎంపీపీ భూక్య సుశీల రవీందర్‌నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులను మధ్యాహ్న భోజనం మోనూ ప్రకారం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకుని, వారితో పాటు మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాలకు సరిపోను తరగతి గదులు లేవని దత్తాయపల్లి ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ ఎంపీపీ దృష్టికి తీసుకుపోగా ఎంపీపీ స్పందిస్తూ తక్షణమే మండల పరిషత్తు నిధుల నుండి అదనపు తరగతి గది నిర్మాణం కోసం రూ.5 లక్షలను కేటాయించారు. పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ ఎడ్ల నీరజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, మాజీ ఎంపీటీసీ బానోతు భాస్కర్‌నాయక్ పాల్గొన్నారు.

## రైతులు శ్రేష్టమైన విత్తనాలను ఎంచుకోవాలి: ఏఓ పద్మ

ఆలేరుటౌన్, జనవరి 23, (ప్రభాతవార్త):



వ్యవసాయ రంగంలో పంటలు సాగు విధానంలో పంట ఉత్పత్తులను అధికంగా సాధించాలంటే శ్రేష్టమైన విత్తనాలను ఎంచుకోవడం చాలా ముఖ్యమని ఆలేరు వ్యవసాయ వస్తరణ అధికారి పద్మజ అన్నారు. ఆలేరు పట్టణ కేంద్రంలో మంతపురి రోడ్డుకు నూతనంగా ప్రారంభించిన ఫ్యూచర్ క్రాప్ పెస్టిసైడ్స్ దుకాణాన్ని ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడారు. రైతులకు ధరలు అందుబాటులో ఉండే విధంగా, నాణ్యమైన పురుగు మందులు, ఎరువులను విత్తనాలను రైతులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, ఎగ్గిడి మహేస్, దొంతుల రాజు, బీఆర్ఎస్ సెక్రెటరీ జగన్‌కుండే సంపత్, సింగల్ విండో డైరెక్టర్ కుళ్ల సిద్దులు, రైతులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసంను పెంపొందిస్తాయి

పెన్‌పహాడ్, జనవరి 23, (ప్రభాతవార్త):



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అనంతారం గ్రామంలో జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిజేఆర్ కప్ క్రీడా పోటీలను సోమవారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగందర్‌తో కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి ప్రధాత రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సహకారంతో క్రీడలు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరం అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు మామిడి అంజయ్య, మామిడి పరందాములు, పొదిలా నాగార్జున, కట్ల నాగార్జున, దాసరి శ్రీను, సాయిరి లక్ష్మయ్య, షేక్ షఫీ, కాంతచారి, పాండు ప్రధాన ఉపాధ్యాయులు అనుముల పూరి శ్రీనయ్య, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవం సందర్భంగా క్రీడలు

ఆత్మకూర్ఎస్, జనవరి 23, (ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి వర్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి చొరవతో నిర్వహించనున్న సూర్యాపేట నియోజకవర్గ స్థాయి హై స్కూల్ విద్యార్థుల క్రీడోత్సవాల సందర్భంగా మండల పరిధిలో ఏపూర్, గట్టికల్ గ్రామంలో నిర్వహించనున్న మండల స్థాయి పోటీల ఏర్పాట్లను మంత్రి వర్యుల వ్యక్తిగత కార్యదర్శి బసిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తూడి నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రసాద్, పార్టీ జిల్లా నాయకులు మర్ల చంద్రారెడ్డి, స్థానిక సర్పంచ్ సానబోయిన రజిత సుధాకర్, ఎంపీటీసీ దామిడి మంజుల శ్రీనివాస్, అధ్యక్షులు షేక్ బషీరుద్దీన్, స్థానిక నాయకులు ఎండీ బాబా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

అర్వపల్లి, జనవరి 23, (ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్స య్యయాదవ్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పేదలకు వరం

ఆలేరుటౌన్, జనవరి 23, (ప్రభాతవార్త):



సీఎం సహాయనిధి చెక్కులు పేదలకు వరమని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో పలు వార్డులలో లబ్దిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, మూడో వార్డు కౌన్సిలర్ బేతి రాములు, జిల్లా ఆర్‌టీఏ మెంబర్ పంతం కృష్ణ, బారాస పట్టణ ఉపాధ్యక్షులు బాలరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేశ్, 2వ వార్డు అధ్యక్షులు కేసీఆర్‌రెడ్డి, బారస సీనియర్ నాయకులు కొలుపుల హరినాథ్, దుర్గేష్, ముదిగొండ శ్రీకాంత్, ఎండి ఫయాజ్, దయ్యాల సంపత్, మన్నె సంతోష్, బింగి గణేష్, సంగి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన స్ఫూర్తి ప్రధాతలు

### సుదగాని హరిశంకర్‌గౌడ్

ఆలేరుటౌన్, జనవరి 23, (ప్రభాతవార్త):

రక్తదాన స్ఫూర్తి ప్రధాతలు అని బీజేపీ రాష్ట్ర నాయకులు సుదగాని హరి శంకర్‌గౌడ్ అన్నారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలో స్వాతంత్ర్య సమరయోధుడు, మాతృభూమి స్వేచ్ఛ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం రాఘవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరై, రక్తదానం చేసిన వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరిశంకర్‌గౌడ్ మాట్లాడుతూ స్వతంత్ర్య పోరాటంలో ఆంగ్లేయులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన వీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ బీజేపీ అధ్యక్షులు బడుగు జహంగీర్, పట్టణ ప్రధాన కార్యదర్శి పులిపలుపుల మహేష్‌గౌడ్, సీనియర్ నాయకులు బందెల సుభాష్, పట్టణ ఉపాధ్యక్షులు కల్లెం రాజు, పట్టణ కార్యదర్శి అయిలి సందీప్, నాయకులు బీరుకూరి ప్రదీప్, బిజేవైయస్ నాయకులు పాశికంటి సంపత్, నాయకులు రాజు, సాయికృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మిర్యాల గ్రామంలో బొడ్రాయి, ముత్యాలమ్మ వారి విగ్రహప్రతిష్టాపనకు తేదీ ఖరారు

నూతనకల్, జనవరి 23, (ప్రభాతవార్త):

మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో బొడ్రాయి, ముత్యాల అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనకు తేదీ ఖరారు చేసినట్లు గ్రామ సర్పంచ్, పీఏసీఎస్ చైర్మన్ కనకటి సునీత వెంకన్నలు తెలిపారు. సోమవారం వేద పండితుల నడుమ గ్రామ పెద్దల సమక్షంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమ తేదీని 9/3/2023న నిర్ణయించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ పాల్గొని కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు చేసుకుని దిగ్విజయంగా పూర్తి చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, దేవాలయ కమిటీ చైర్మన్ కనకటి పల్ల వెంకన్న, ఉపసర్పంచ్ మన్యం రమేస్, గ్రామ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెద్దింటి మధు, గ్రామస్తులు మన్యం శంకర్, మన్యం సైదులు, సోమన్న, శ్రీకాంత్, రవి తదితరులు పాల్గొన్నారు.

## నీటి శుద్ధికేంద్రం ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిన మండలి చైర్మన్

చిట్యాలరూరల్, జనవరి 23, (ప్రభాతవార్త):



చిన్నకాపర్తి గ్రామంలో మంచినీటి శుద్ధికేంద్రం ఏర్పాటుకు గతంలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి రూ. 3 లక్షలు మంజూరు చేసినట్లు అగ్రమ బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని తన స్వగృహానికి విచ్చేసిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని సోమవారం ఆ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆ గ్రామ వార్డు సభ్యులు హెచ్చుస్వామి, ఆర్ఎస్ఎస్ గ్రామ కోఆర్డినేటర్ రూపని దుర్గయ్య, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పెర్క సైదులు, ప్రధాన కార్యదర్శి వలిగొండ సురేష్, నాయకులు లక్క క్రిష్ణయ్య, నకిరేకంటి గణేష్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల గ్రామానికి నీటి శుద్దికేంద్రం ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోరగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. దీంతో ఆయన వెంటనే స్పందించి రూ. 3 లక్షలను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. నీటిశుద్ధి యంత్రం ఏర్పాటుకు నిధులు మంజూరు చేసినందుకు వారు గ్రామప్రజల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్‌కు నివాళి

దేవరకొండ, జనవరి 23, (ప్రభాతవార్త):



దేవరకొండ పట్టణంలో ఏబీవీపీ దేరవకొండ శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నేతాజీ సుభాష్‌చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యలమల గోపిచంద్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తారన్నారు. దేశ స్వతంత్ర ఉద్యమంలో ఎంతో చురుకైన పాత్ర పోషించి రాజీలేని పోరాటం చేశారన్నారు. నేతాజీ చూపిన మార్గంలో యువత ప్రయనించాలనారు. భారత ప్రజల స్ఫూర్తి అయిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా వారి దేశసేవను, ధైర్య సాహసాలను స్మరించుకుంటూ దేశ యువత వారి ఆశయాలు స్ఫూర్తితో ముందడుగు వేయాలని, ఆయన ఆశయాల సాదన నిజమైన నివాళులన్నారు. ఈ కార్యక్రమంలో హరీష్, కమలాకర్, కదారి శివ, ఈశ్వర్, హేమసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలి

దేవరకొండ, జనవరి 23, (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో సమస్యలను పరిష్కరించాలని, తక్షణమే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జీలు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం దేవరకొండ పట్టణంలో బీసీ యువజన విద్యార్థి సంఘాలు ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విద్య వ్యవస్థను అభివృద్ధి చేసుకోవచ్చని ఉద్యమ సమయంలో అసెంబ్లీలో హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్ తెలంగాణ ఏర్పడి నేటికి 8 సంవత్సరాలు గడుస్తున్నా సంక్షేమ హాస్టల్లో సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ హాస్టల్లో సమస్యలు విలయతాండము చేస్తున్న పరిస్థితి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉందన్నారు. కాస్మోటిక్ చార్జీలను పెంచి సంక్షేమ హాస్టల్ల సమస్యలను పరిష్కరించాలన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. నాయకులు కురెళ్ల కృష్ణ చారి, బక్కతట్ల వెంకటయ్యయాదవ్, కిరన్‌కుమార్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణమునకు భూమి ఆర్థిక సహాయం అందజేత

చొప్పదండి (ప్రభాతవార్త):

మండల పరిధిలోని మంగళపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కోసం 12 గుంటల భూమిని ఐదు లక్షల రూపాయలు ధ్వజ స్థంబంను విరాళంగా అందించారు. మంగళపల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేసే శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కోసం గ్రామానికి చెందిన వెల్మ సురవ్వ, పెద్ద లచ్చిరెడ్డి, మామ వెంకటకృష్ణరెడ్డి జ్ఞాపకర్థం 12 గుంటల భూమిని ఐదు లక్షల రూపాయలనువిరాళంగా అందజేశారు. గుడి నిర్మాణం కోసం రాజారాంపల్లి గ్రామానికి చెందిన వన్నెల అరుణ-అంజన్ రెడ్డిలు



ధ్వజస్థంబం విరాళం అందజేశారు. మంగళపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించే శ్రీ వెంకటేశ్వర ఆలయ నిర్మాణం కోసం భూమి, ఐదు లక్షలు విరాళం అందజేసిన వెల్మ సురవ్వ ధ్వజస్థంబం అందజేసిన అంజన్ రెడ్డి దంపతులకు మంగళపల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ ఎనుగు రవీందర్ రెడ్డి, చొప్పదండి సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏనుగు స్వామి, ఎనుగు సుధాకర్ రెడ్డి, ఎనుగు దామోదర్ రెడ్డి, ఎనుగు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయానికి విరాళం

చొప్పదండి (ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని నూతనంగ నిర్మిస్తున్న సాయిబాబా ప్రధాన ఆలయానికి వెదురుగట్ట గ్రామానికి చెందిన కీ.శే. అన్నాడి దినేష్ రెడ్డి జ్ఞాపకర్థం వారి తల్లిదండ్రులు అన్నాడి రాంరెడ్డి సరోజన దంపతులు ఆలయచైర్మెన్ గుర్రం హన్మంతరెడ్డికి 51116 రూపాయలను విరాళముగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ మాట్లాడుతూ సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠాపన మార్చి నెల 9వ తేది గురువారం నిర్ణయించడం జరిగిందని తేది 6,7,8,9 సోమ,మంగళ, బుధ, గురు వారం రోజులో కార్యక్రమం జరుగుతుందని ఆలయ నిర్మాణానికి దాతలు స్వచ్ఛందంగ ముందుకు వచ్చి విరాళాలు ఇస్తుండడం అభినందనియమని దాతలను కొనియాడారు. దాతల సహకారంతో ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ట్రస్టు సభ్యులు ఆలయ నిర్మాణ పనులు పర్యవేక్షించి తమ వంతుగా మీ తరుపున స్నేహితులు గాని, బంధువుల ద్వారా గాని ట్రస్టు సభ్యులని చెర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహక ట్రస్టు సభ్యులు దండె లింగయ్య, దూస రాము, అన్నాడి జగన్‌మోహన్‌రెడ్డి, పూజారి శ్యాం, తదితరులు పాల్గొన్నారు.

## జయంతి తప్ప వర్ధంతి లేని స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ

**- మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ**

గోదావరిఖని, (ప్రభాతవార్త):

జయంతి తప్ప.. వర్ధంతి లేని స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్ సోమారపు



సత్యనారాయణ అన్నారు. బిజెపి రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక శివాజీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో నేతాజి సుభాష్ చంద్రబోస్ 126వ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ హాజరై నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. దేశ స్వాతంత్రం కోసం ఒక ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసి స్వాతంత్రం సాధించడం కోసం నిస్వార్థంగా పోరాడిన మహావీరుడు నేతాజీ అని ఆయన కొనియాడారు. ప్రతీ ఒక్కరూ నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మాజీ జాతీయ కౌన్సిల్ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్, నాయకులు బల్మూరి అమరేందర్ రావు, సోమారపు లావణ్య అరుణ్ కుమార్, దుబాసి మల్లేష్, రాచకొండ కోటేశ్వర్లు, కోదాటి ప్రవీణ్, పిడుగు క్రిష్ణ, మంచికట్ల భిక్షపతి, మాడ నారాయణ రెడ్డి, రాజు, దాసరి శ్రీనివాస్, పెండ్యాల రవి కుమార్, జనగామ సాగర్ తదితరులున్నారు.

## ఆడబిడ్డలకు సర్కార్ కానుక కళ్యాణ లక్ష్మి

**- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

రామడుగు (ప్రభాతవార్త):



పేదింటి ఆడబిడ్డలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలు ఆడబిడ్డలకు కొండంత ఆసరా అని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. సోమవారం మండలంలోని తిర్మలాపూర్ గుండి గ్రామాలకు చెందిన ఐదుగురు లబ్దిదారులకు 500580 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులను నేరుగా ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ పనిచేస్తున్నారని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఆడపిల్లల పెళ్లి చేయాలంటే పేదవాళ్లు అప్పు చేసి పెళ్లి చేసేవారని టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ ఆడబిడ్డలకు మేనమామగా మారి ఒక లక్ష నూటపదహారు రూపాయలను చెక్కుల రూపంలో నేరుగా అందిస్తున్నారని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆడబిడ్డలకు ఆర్థిక భరోసా ఇవ్వలేదని ఆడబిడ్డల పెళ్లిళ్ల కొరకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు. అనంతరం చిప్పకుర్తి గ్రామంలో ఇరైవ లక్షల తో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయితి భవనానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి సెంటర్‌ను తనికి చేసిన బిజెపి నాయకులు

రామడుగు (ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని అంగన్‌వాడి సెంటర్ 1 ను భారతీయ జనతపార్టీ గ్రామ శాఖ నాయకులు సోమవారం తనికి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెంటర్‌ను ఏర్పాటు చేసినప్పటి నుండి నీటి సౌకర్యాన్ని కల్పించలేదని ప్రస్తుతం నీటి లేక అంగన్‌వాడి నిర్వాహకులు సెంటర్ తలుపులు సరిగా లేకపోవడం వల్ల ఎలుకలు దూరి నిత్యవసర వస్తువులను నాశనం చేస్తున్నాయని వెంటనే మరమ్మత్తులు చెపట్టాలని కోరారు. అంగన్‌వాడి సెంటర్‌లకు వచ్చే కేంద్ర నిధులను అధికారులు సక్రమంగా అమలు చేసి సెంటర్‌కు వచ్చేగర్భిణి స్త్రీలు పిల్లలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కారుపాకల అంజిబాబు, సింగసాని మల్లేశం, అనుపురం పర్శరాములు, బత్తిని లక్ష్మణ్, ఉత్తెం కార్తిక్ (కనుకయ్య) బత్తిని సాయికుమార్, గోనెపల్లి అఖిల్, నీలం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల సందర్భంగా బహిరంగ వేలములు

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 23 (ప్రభాతవార్త)

పట్టణంలో వేంచేసి ఉన్న ఫణిగిరి శ్రీసీతారామచంద్రస్వామివారి బ్రహ్మోత్స వముల సందర్భంగా కొబ్బరికాయలు అమ్ముకొను హక్కు, తైబజార్ వసూలు చేసుకొను హక్కుల కోసం సోమవారం మిర్యాలగూడ డివిజన్ ఇన్‌స్పెక్టర్ ఈ.రమేష్ సమక్షంలో దేవాలయ ప్రాంగణంనందు బహిరంగ వేలములు నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహక అధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. టెంకాయలు అమ్ముకొను హక్కునకు రూ.27,000లకు హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన బుక్కరాజు రామకృష్ణ, తైబజార్ వసూలు చేసుకొను హక్కునకు రూ.28,500లకు దూపాటి శ్రీనుదక్కించుకున్నారు. గత సంవత్సరం టెంకాయల వేలం రూ.25,000లు, తై బజార్ హక్కునకురూ.28,000లు మొత్తం రూ.53,000లు ఆదాయం రాగా ఈ సంవత్సరం రూ.2500లు ఆదాయం పెరిగింది. ఈ కార్యక్రమంలో అర్చకులు భాస్కరాచార్యులు, వెంకటనర్సింహాచార్యులు, పాటదారులు పాల్గొన్నారు.

## రాజాపేటలో సుభాష్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు

రాజాపేట, జనవరి 23, (ప్రభాతవార్త):

నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా సోమవారం రాజాపేటలో విగ్రహం వద్ద వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచాల వీరేశం, సోమగాని సురేందర్, విష్ణు, అంకతి బిక్షపతి, దిడ్డి నరసింహులు, శ్రీ సరస్వతి కళాశాల విద్యార్థులు, గ్రామ పెద్దలు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

యాదగిరిగుట్ట, జనవరి 23, ప్రభాతవార్త: యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి వారిని సోమవారం తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. అనంతరం ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వేద ఆశీర్వచనం చేసిన అనంతరం అర్చకులు శ్రీ స్వామి ప్రసాదాన్ని అందించారు.

## టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలికి వినతి అందించిన సింగరేణి యువ కార్మిక నాయకులు

గోదావరిఖని, (ప్రభాతవార్త):

యువ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన టిబిజికెఎస్ కార్యక్రమానికి హాజరైన యూనియన్ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సింగరేణి యువ కార్మిక నాయకులు చెల్పూరి సతీష్, సాదుల సంతోష్ వినతి పత్రాన్ని అంద జేశారు. సిఎం కెసిఆర్ చొరవతో సింగరేణిలో సుమా రుగా 25వేల మంది యువ కార్మికులు నియ మితులై కంపెనీలో పని చేస్తున్నారని, వారి పిల్లల వైద్యానికి సంబంధించి అన్ని ఏరియా ఆసుపత్రుల్లో



పిల్లలకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయాలని, పిల్లల డాక్టర్‌ను నియమించే విధంగా ఆదేశాలు ఇప్పించాలని కోరారు. అదేవిధంగా పిల్లల వైద్యానికి సంబంధించి హైదరాబాద్ రెయిన్‌బో ఆసుపత్రి, నిమ్స్ వైద్య విధాన పరిషత్ టారిఫ్‌లను సవరించి సూపర్ స్పెషాలిటీ, ఇతర పిల్లల ఆసుపత్రులను రిఫరల్ లిస్ట్‌లో చేర్చి, వారి వైద్యానికి అయ్యే ఖర్చు పూర్తి స్థాయిలో కంపెనీ భరించే విధంగా ఆదేశాలు ఇప్పించాలని కోరారు. అదేవిధంగా ఇంటర్నల్ ప్రమోషన్లకు సంబంధించి కంపెనీలోని ఖాళీలు ముఖ్యంగా క్లరికల్, జెఎంఇటి, ఇఅండ్ఎం, ఎస్అండ్‌పిసి ఖాళీలను 2023 ఐఇడి లెక్కల ప్రకారం భర్తీ చేసే విధంగా ఆదేశాలు ఇప్పించాలని కోరారు. వినతి అందించిన వారిలో రత్నాకర్ రెడ్డి, రత్నం అవినాష్, సురేష్ నేత, రవి యాదవ్, బొగ్గుల సాయిక్రిష్ణ, పరుశరాం, బొడ్డు రమేష్, సురేష్ నాయక్, హర్షవర్ధన్, రాకేష్, వశీకర్ల కిరణ్, సూర్య నారాయణ, దుర్గం రవి తదితరులున్నారు.

## వార్త క్యాలెండర్ అవిష్కరణ

సైదాపూర్, ప్రభాతవార్త :



వార్త దినపత్రిక నూతన 2023 క్యాలెండర్‌ను సైదాపూర్ వార్త విలేకరి నమిండ్ల రాజేశ్వర్‌రావు అధ్వర్యంలో సైదాపూర్ ఎంపిపి సారాబుడ్ల ప్రభాకర్‌రెడ్డి సోమవారం అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వార్త దినపత్రిక ప్రజల పక్షాన నిలబడుతూ నిజాలను నిర్భయంగా ప్రజల మన్ననలను పొందుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో పద్మావతి, సైదాపూర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు లింగమూర్తి, సర్పంచ్‌లు శిరీష - ముకుందరెడ్డి, కాయిత రాములు, సుమలత - అశోక్, రవీందర్‌రెడ్డి, ఎలాబోతారం ఉప సర్పంచ్ బాషబోయిన రవీందర్, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి పరామర్శ

హుజూరాబాద్, ప్రభాతవార్త :



పట్టణంలో సాంబశివ థియేటర్ వద్ద ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రాపర్తి వినోద కుటుంబ సభ్యులను సోమవారం ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి భర్త గంగాధర్, కుమార్తెలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట కౌన్సిలర్ గనిశెట్టి ఉమామహేశ్వర్, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, నాయకులు గందె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం యూత్ వైస్‌చైర్మెన్ బొమ్మెల శివ ఆధ్వర్యంలో మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామ వంజరి సంఘం సమక్షంలో వంజరి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి వంజరి సంఘ ఉపాధ్యక్షుడు ధాత్రిక భూమేశ్వర్, ముఖ్య సలహదారులు మటేరి లక్ష్మినారాయణ, సంఘ నాయకులు కనకట్టు ధర్మేంధర్, ధాత్రిక రాజరెడ్డి, లక్ష్మినారాయణ, మహిపాల్, ధాత్రిక రంజిత్, రాజన్న, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శన వలన విద్యార్థుల సృజనాత్మకత వెలువడుతుంది

### -ఆర్డీఒ వినోద్‌కుమార్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

వైజ్ఞానిక ప్రదర్శన వలన విద్యార్థుల సృజనాత్మకత వెలువడుతుందని ఆర్డీఒ వినోద్‌కుమార్ తెలిపారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అత్యంత ఘనంగా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీఒ వినోద్‌కుమార్, డిఎస్పి రవీంధర్‌రెడ్డిలు హాజరై మాట్లాడుతూ సమయాన్ని వృధా చేసుకోకుండా, విద్యార్థులు ఆలోచన శక్తిని పెంపొందించుకుంటారాని తెలిపారు. కళాశాల స్థాయిలో ఇంత పెద్ద స్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించి నందుకు జిల్లా నోడల్ ఆధికారిగా నేను ఎంతో గర్వపడుతున్నాని ఇందుకు ప్రోత్సాహించిన ప్రిన్సిపాల్, ఉపన్యాసకులను, విద్యార్థులను జిల్లా నోడల్ ఆధికారి బొప్పరాతి నారాయణ అభినందించారు. ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలతో ప్రభుత్వ కళాశాలపై విద్యార్థుల్లో మంచి అవగాహన కలుగుతుందని, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దీన్ని గమనించాలని ప్రైవేట్ కళాశాలల దుష్ప్రచారాల మోజులో పడవద్దని, రాబోయే కాలంలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆధిక సంఖ్యలో ప్రభుత్వ కళాశాలలో చేరాలని తెలిపారు. విద్యార్థులు చేసిన కొన్ని



ప్రాజెక్టులు విద్యార్థుల ప్రతిభ పెద్దవారిని సైతం ఆలోచింపజేస్తున్నాయని ప్రిన్సిపాల్ సంఘ అధ్యక్షుడు రమేష్‌బాబు తెలిపారు. కళాశాల స్థాయిలో విద్యార్థుల శక్తి సామర్థ్యాలను అంచనా వేయుటకు ఈ వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడుతాయని మున్సిపల్ వైస్‌చైర్మన్ చంద్రశేఖర్ రావు, ఎంపిపి మారూ సాయిరెడ్డిలు అభిప్రాయం వ్యక్తం చేశారు. డా. హెప్సిబా ప్రదర్శనలో వివిధ ఎగ్జిబిట్లను చూసి విద్యార్థులను అభి నందించారు. ఈమేరకు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ కళాశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో సుమారు 170 వివిధ ప్రాజెక్టులను విద్యార్థులు తయారు చేయగా వాటిని సందరి ్శంచుటకు పట్టణ చుట్టుపక్కల గ్రామాల నుండి 22 పాఠశాలల నుండి సుమారు పదవ తరగతి ప్రజ్ఞ పరీక్ష టాలెంట్ టెస్ట్‌లో 262 మంది విద్యార్థులు పాల్గొన్నారాని, 450 మంది విద్యార్థులు సందర్శించారాని తెలిపారు. ఎస్‌సిసి స్థాయిలో నిర్వహించిన టాలెంట్‌స్థాయిలో వేములకుర్తి జడ్పిటిసి పాఠశాలకు చెందిన విద్యా ర్థినిలు ఎన్. అనుష్క, బి. రచ నలు ప్రతిభ పరీక్షలు మొదటి, మూడవ స్థాయి బహుమతులు గెలు పొందగా, బండలింగాపూర్ నుండి ఎల్. రక్షిత ద్వితీయ బహుమతి పొందారు. కాగా పాఠశాలకు వచ్చిన ప్రధానోపాధ్యాయులను, అతిథులను కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంఘ జిల్లా అధ్యక్షుడు కొక్కుల గంగాధర్, విశ్రాంత ప్రిన్సిపాల్ లక్ష్మినారాయణ, ప్రిన్సిపాల్‌లు అనంద సంజీవ్, రామకృష్ణ, శివ రామకృష్ణ, కార్తీక్, జిల్లా కాంట్రాక్ట్ ఉపన్యాసకుల సంగం అధ్యక్షుడు మాల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భాష పండితులకు పదోన్నతులు కల్పించాలి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



భాష పండితులకు పదోన్నతులు కల్పించాలని పండిత సంఘాల జెఎసి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పండిత సంఘాల జెఎసి పక్షాన జగిత్యాల జిల్లా విద్యాశాఖ ఆధికారికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించబోయే ఉపాధ్యాయ పదోన్నతులతో పాటే భాష పండితులకు పదోన్నతులు కల్పించాలని పండిత ఉమ్మడి ఐక్య వేదికతో ప్రభుత్వంను కోరుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వానికి ఒకటి గౌరవ హైకోర్టు తుది తీర్పుకి లోబడి బాష పండితులకు పదోన్నతులు కల్పించాలని, రెండవది త్వరలో విడుదల కాబోయే ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌లోనే భాష పండితులకు కూడా పదోన్నతులు కల్పించి భాష పండితుల కుటుంబాల్లో ఆనందం నింపాలని ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జిల్లా అధ్యక్షుడు ఏనుగందుల రాజేంద్రప్రసాద్, ఆర్‌యుపిపి తెలంగాణ జిల్లా అధ్యక్షుడు దండే రాజేంధర్, ప్రధాన కార్యదర్శి వెల్పుల స్వామి, ఎల్‌టిఎ జిల్లా అధ్యక్షుడు రంగ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు తులసి శ్రీనివాస్, నరేంధర్, భర్తల రాజగౌడ్, తెలుగు, హిందీ, ఉర్దూ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శ ఆర్థిక సహాయం

బుగ్గారం, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం శెకల్ల గ్రామంలో ఇటీవల మరణించిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త ఠాగూర్ భీంసింగ్ కుటుంబానికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు వేముల సుభాష్, గ్రామ శాఖ అధ్యక్షులు గాలిపల్లి వెంకన్న సానుభూతి తెలిపి, కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగ లేకపోవడంతో తమ వంతు సహాయంగా రూ. 5 వేలు, నిత్యావసర సరుకులు అందజేశారు. వెంట బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ యువజన శాఖ అధ్యక్షులు నంది తిరుపతి, శ్రీహరి, కిరణ్, గంగాధర్, కిషన్, రాజేష్, మహేశ్వర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదు గ్రామాల్లో తొలిపొద్దు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తొలిపొద్దు కార్యక్రమంలో భాగంగా మానకొండూరు ఎమ్మెల్యే, రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ రసమయి బాలకిషన్ మండలంలోని ఐదు గ్రామాల్లో ఉదయం పర్యటించారు. ఉదయం 6 నుంచి 11 గంటల వరకు మొగిలిపాలెం, పర్లపల్లి, నల్లగొండ, మక్తపల్లి, మహ్మాత్మనగర్ గ్రామాల్లో పర్యటించారు. ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మంగళ హరతులతో నుదుట తిలకం దిద్దుతూ, తామే స్వయంగా అల్లిన దండలను రసమయి మెడలో వేస్తూ ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయా గ్రామాల్లో సమస్యల గురించి తెలుసుకున్నారు. ప్రజలతో మాట్లాడుతూ... వృద్ధులను పలకరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఇండ్లకు నేరుగా వెళ్ళి కళ్యాణలక్ష్మి, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు అందించారు. సిఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, బిఆర్ఎస్ పార్టీ ఆవశ్యకతను తెలిపారు.

# ఏసిడి చార్జీలు రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

వెల్గటూర్, ప్రభాతవార్త :

పెంచిన విద్యుత్ చార్జీలు, అదనంగా వసూలు చేస్తున్న ఏసిడి చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వెల్గటూర్ మండల కేంద్రంలో సోమవారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులపై ఏసిడి పేరిట ప్రతి 12 నెలల ఒకసారి బిల్లు మొత్తాన్ని లెక్కించి అదనంగా 3 నెలలకు సమానంగా డబ్బులు వసూలు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఎప్పటికైనా పేద ప్రజలపై



ఏసిడి చార్జీల వసూలు నిలిపివేయాలని లేదంటే రాష్ట్ర ప్రభు త్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామని అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేంధర్‌రెడ్డి, సంఘన బట్ల దినేష్, బుర్ర రాములు, వేముల సుభాష్, స్థానిక సర్పంచ్ మురళిగౌడ్, ఎంపిటిసిలు రంగు తిరుపతి, అనుమాల మంజూల, సింహారాజు ప్రసాద్, సందీప్‌రెడ్డి, గండ్ర శ్రీకాంత్‌రావు, పుదరి రమేష్, రాందేని మొగిలి, అప్పం తిరుపతి, గొల్ల తిరుపతి, ఆవుల వేణుగోపాల్, చిలుముల లక్ష్మణ్, వేముల రాజు, మేకల పోచయ్య, దుంపేట సత్యం, బాలసాని మల్లేష్, సింగతి తిరుపతి, మన్నె జితేంధర్, శ్రీనాథ్, కొత్త హరీష్, నల్లాల తిరుపతి, గుమ్ముల వెంకటేష్, బిర్లా తిరుపతి, బిసవేని హరీష్, మేకల సంతోష్, వినేంక శ్రీనివాస్, కుస లక్ష్మణ్, గాజుల వినయ్, దుర్గయ్య, శ్రీనివాస్, మహేష్, దవుల శశి, గుమ్ముల అజయ్, జూపాక ప్రవీణ్, సాయి, మల్లేష్, రాకేష్, రూపేష్, తదితరులు పాల్గొన్నారు.

# మరణం లేని మహనీయుడు సుభాష్ చంద్రబోస్

**-- నేతాజీ ఆశయం నేటి యువతకు స్ఫూర్తి దాయకం**
**-- సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



జననమే తప్ప మరణం లేని మహనీయుడు సుభాష్ సుభాష్ చంద్రబోస్ అని, జయంతి తప్ప వర్ధంతి లేని గొప్ప నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి వాడలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలవేసి పద్మశాలి వాడలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాడి కౌశిక్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.... సుభాష్ చంద్రబోస్ జీవితం నేటి యువతకు ఆదర్శమని ఆయన అడుగుజాడల్లో నడిచి దేశం కోసం దేశ భక్తిని చాటుకున్న గొప్ప నాయకుడు అని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్, మహిళలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్లు పాతకాల రమేష్, బొంగోని వీరన్న, టిఆర్ఎస్ నాయకులు ములుగు దిలీప్, మున్సిపల్ కమీషనర్ కె. సమ్మయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ పొడేటి రామస్వామి, పద్మశాలి సంఘం నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:*



మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విదేశీ నేలపై తొలి స్వతంత్ర భారత సైన్యాన్ని,తొలి స్వతంత్ర భారత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన యోధుడాయన అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుంపల నర్సు రాజ నర్సయ్య, బాసయ్య, నర్సయ్య, రాములు, సాదేవ్, అంబేద్కర్,అంజయ్య,రాజేశం,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆటల పోటీల సందర్శన

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



పట్టణంలోని కేరళ హైస్కూల్లో 74వ గణతంత్ర్య దినోత్సవ సందర్భంగా నిర్వహిస్తున్న ఆటల పోటీలను కోరుట్ల మున్సిపల్ కమీషనర్ ఎండి.అయాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కరచలనం సీనియర్ బాలుర, బాలికల ఆటలపోటీల్లో భాగంగా ఖోఖో ఆటను తిలకించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటూ క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల్లో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయితో పాటూ జాతీయ స్థాయిలో క్రీడలు ఆడే విధంగా విద్యార్థులు ముందకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఎ.బారీ, ప్రిన్సిపాల్ సెలీనా బారీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 3వ రోజు విజయవంతంగా కొనసాగుతున్న కంటి వెలుగు

*జమ్మికుంట, ప్రభాత వార్త:*




తెలంగాణ రాష్ట్రప్రభుత్వం, సిఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు శిబిరం 3వ రోజు విజయవంతంగా కొనసాగింది. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రెండు కంటి వెలుగు శిబిరాలలో సుమారుగా 272 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో దగ్గర చూపు సమస్యఉన్న వారికి 70 మందికి కళ్లద్దాలు అందజేశారు. డిస్క్రిప్షన్ అద్దాలు అవసరం ఉన్న 30 మందికి కళ్లద్దాల కొరకు నమోదు చేశారు. కంటి వెలుగు శిబిరం ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా జరుగుతుందని వైద్యాధికారి డాక్టర్ సన జవేరియా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో వైద్యాధికారులు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ సంధ్యారాణి, శంకర్ రెడ్డి, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్, సూపర్‌వైజర్స్ రత్నకుమారి, అరుణ, ఆప్రొమెట్రిస్ట్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

*చందుర్తి, ప్రభాతవార్త :*

చందుర్తి మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం చందుర్తి మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు చందుర్తి ఎంపిడివో రవీందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.30 నిమిషాలకు ఎంపీపీ బైరగోని లావణ్య అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో రవీందర్ కోరారు.

## కంటి వెలుగు దేశంలోనే బృహత్తరమైన కార్యక్రమం

*మల్యాల, ప్రభాత వార్త:*



అంధత్వ నివారణకై ప్రజలందరికి కంటి చూపు మంద గించకుండా దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని, గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మల్యాల మండల జడ్పిటిసి రామ్‌మోహన్ రావు, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సుదర్శన్ అన్నారు. సోమవారం మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించారు. పేదలందరికి కంటి పరీక్షలు జరిపి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న కార్యక్రమం బృహత్తరమైనదని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో 205 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ అధ్యక్షులు జగగాం శ్రీనివాస్, ఓబులాపూర్ సర్పంచ్ పొన్నం సరోజ, మల్యాల సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామ్ లింగారెడ్డి, నూకపల్లి విండో చైర్మన్ మధుసూదన్ రావు, నాయకులు పొన్నం మల్లేశం, భూపతితో పాటు వైద్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవిమాత ఆత్మార్పణం

*మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :*



పట్టణంలోని శ్రీకన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవిమాత ఆత్మార్పణం దినోత్సవాన్ని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు భాస్కర్ శర్మ, బాలకృష్ణ శర్మ, కృష్ణ ప్రసాద్ శర్మచే పుణ్యాహవచనం, స్థాపితాదేవతార్చన, అభిషేకం, కుంకుమార్చన, చండీహోమం, పూర్ణాహుతి, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కోట సుమన్, కార్యదర్శి ముక్క పవన్, కోశాధికారి శ్రీనివాస్, ఆలయ అధ్యక్షుడు వెలుగందుల తిరుపతి, చిలమంతుల శివ, బండారి మారుతి, తదితరులు పాల్గొన్నారు.

*మల్లాపూర్‌లో...*

మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినం సందర్భంగా మహా చండీ హోమాన్ని వేద పండితులు వేదమంత్రోచ్చరణాల మధ్య సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శివరామ్ కిషన్ గుప్తా, మాజీ అధ్యక్షుడు శివ శ్రీనివాస్‌గుప్తా, డా.నరేందర్‌గుప్తా, సంఘ శ్రీనివాస్‌గుప్తా, కంటాల భూమయ్య, నూనె శ్రీనివాస్, గుప్తా, గాద మనోహర్ గుప్తా, పాలకుర్తి శేఖర్, మైలారపు నరేష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి

**డిఆర్‌డివో లక్ష్మీనారయణ**

*పెగడపల్లి - ప్రభాతవార్త :*



మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని జగిత్యాల డిఆర్‌డివో లక్ష్మీనారయణ అన్నారు. మండలంలోని బతికపల్లి గ్రామంలో మహిళలతో ఆర్థిక అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్‌డివో మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందడుగు సాధించాలన్నారు. చిన్న కుటీర పరిశ్రమలు ద్వారా జీవనోపాధి ఏర్పాటు చేసుకోవచ్చాన్నారు. ప్రభుత్వం వివిధ రంగాలలో మంత్రి కొప్పుల ఈశ్వర్ అధ్వర్యంలో వివిధ రంగాలలో శిక్షణలు ఇచ్చి మార్కెటింగ్ కోసం ప్రోత్సాహం, చేయూత ఇస్తుందన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పిఏ రాజేశ్వర్, సర్పంచ్ తాటిపర్తి శోభరాణి, ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి, ఎంపిటిసి సభ్యులు చింతకింది అనసూర్య, ఏపీయం సమత, సీసీలు స్వామి, తిరుపతి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణ ప్రతిష్ట మహోత్సవం

**-- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణ మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలు పూజలు భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు వేద పండితులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలతో శాస్త్రీయ దృక్పథం అలవడుతుంది

**నాంపల్లి, జనవరి 23 ప్రభాతవార్త**

విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం అలవడుతుందని తహసీల్దార్ లాల్‌బహదూర్‌శాస్త్రి, ఎంఈవో గురువారావు అన్నారు. సోమవారం మండల మండల కేంద్రంలోని స్థానిక గాంధీజి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో, గాంధీజి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను వారు జ్యోతి ప్రజ్వలన చేసి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనతో పాటు 204 దేశాలకు చెందిన స్టాంపులు, నాణేలు, కరెన్సీ నోట్ల ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలలను భావిభారత శాస్త్రవేత్తలుగా తీర్చి దిద్దడమే ప్రధాన లక్ష్యంగా గాంధీజి విద్యా సంస్థలు కృషి చేస్తున్నాయని అంటూనే తద్వారా విద్యార్థి దశలోనే వారి సృజనాత్మతకతకు పదును పెట్టేలా విజ్ఞానంపై అవగాహన కల్పిస్తూ కొత్త ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సాహం అంది స్తున్నారని, అందుకు వారు అభినంద నీయులన్నారు. అదే విధంగా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు వైజ్ఞానిక



ప్రదర్శనలు వేదికలుగా నిలుస్తాయని అన్నారు. భౌతిక రసాయన, జీవశాస్త్రం విభాగాలలో రూపొందించిన పరికరాలు, నమూనాలు, వాటి పనితీరును విద్యార్థులు ప్రేక్షకులకు వివరించారు. గాలి మర, హృదయ రక్త ప్రసరణ, నూతన రవాణా వ్యవస్థ, సౌరశక్తితో విద్యుత్ శక్తిని తయారు చేయుట, యాంటీ స్లీప్ అలారం, ఆర్గానిక్ ఫామింగ్, హైడ్రాలిక్ లిఫ్టింగ్, భూకంపాలను తట్టుకునే గృహ నిర్మాణాలు, రాకెట్ ప్రయోగం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, చేనేత కలలు, రామాయణ, మహాభారత ఇతిహాసములోని కొన్ని ఘట్టాలను బొమ్మలతో చేసిన నమూనాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. 204 దేశాలకు సంబంధించి సేకరించినటువంటి కరెన్సీ నోట్స్, నాణేములు, స్టాంపులు ఒకే వేదికలో ఇప్పటి వరకు మేము ఎక్కడా చూడలేదని చాలా చక్కగా గాంధీజి విద్యా సంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు సేకరించి చూపించారని చూసిన ప్రజలు తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజి విద్యా సంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయుడు సంజీవరావు, గొట్టిపర్తి చంద్రశేఖర్, కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, బంధనాథం సురేష్, సత్యనారాయణమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడల్లో ప్రతిభ...సత్తా చాటిన విద్యార్ధి కార్తీకనాయక్

**-జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక**

**- ఆ ప్రోత్సహించే వారు ఉంటే తమ ప్రతిభను మరింత చాటుతాం క్రీడా కుసుమా రమావత్, కార్తీక్ నాయక్ అండ్ టీం**




**పెద్దవూర, జనవరి 23 ప్రభాతవార్త:**

బాసోని బావితండా గ్రామంలో పుట్టిన రమావత్ కార్తీక్‌నాయక్ పేద గిరిజన విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లో తమ సత్తా చాటుతున్నారు. సరైన శిక్షణ ప్రోత్సాహం లేకపోయినప్పటికి క్రీడల పట్ల ఉన్న మక్కువతో తమ ప్రతిభను సత్తా చాటుతూ శభాష్ అనిపించుకుంటున్నారు. పెద్దవూర మండలం కోమటికుంట తండా గ్రామపంచాయతీలోని బాసోనిబావితండా గ్రామానికి చెందిన రమావత్ రవినాయక్ - సరోజల ద్వితీయ కుమారుడు, రమావత్ కార్తీక్‌నాయక్ మండలస్థాయి, జిల్లాస్థాయి నుండి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడం పట్ల గిరిజన విద్యార్థి రమావత్ కార్తీక్‌నాయక్ హైద్రాబాద్‌లోని ఒక ప్రైవేట్ పాఠశాలలో 9వ తరగతి విద్యను అభ్యసిస్తున్నాడు. కాగా కార్తీక్‌నాయక్ చదువుతో పాటు క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. విద్యతో పాటు కబడ్డీ పోటీల్లో మండలస్థాయి, జిల్లా స్థాయిలో ఆడుతూ తమ ప్రతిభ కనబరుస్తున్నారు. క్రీడల్లో విద్యార్థి కార్తీక్‌నాయక్ పలు షీల్డులు, పతకాలు, ప్రశంస పత్రాలను సైతం అందుకున్నారు. ఆ విద్యార్థి కృషి పట్టుదలతోనే నేడు రాష్ట్రస్థాయిలో జరిగే కబడ్డీ క్రీడకు ఎంపికయ్యారనే చెప్పవచ్చు.

**క్రీడల్లో ప్రతిభ చాటుతున్న విద్యార్థి:**

మారుమూల పల్లెలో పుట్టిన రమావత్ కార్తీక్‌నాయక్ విద్యతో పాటు క్రీడల్లో తమ సత్తా చాటుతున్నారు. మండలస్థాయి, జిల్లాస్థాయి వంటి క్రీడల్లో పాల్గొంటూ ఛాంపియన్‌గా నిలుస్తున్నాడు. రమావత్ కార్తీక్‌నాయక్ 2023లో మెదక్ జిల్లాలో జరిగిన జిల్లాస్థాయి ఖేల్‌కుద్ కబడ్డీ జరిగిన శ్రీ సరస్వతి విద్యాపీఠం, గోల్డెన్‌బుల్ సెలబ్రేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేల్‌కుద్ కబడ్డీ క్రీడల్లో తన అరుదైన ప్రతిభను కనబర్చి దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు, జిల్లా ఎస్‌పి చేతుల మీదుగా గోల్డెన్ మెడల్ అందుకున్నారు.

# అసంఘటిత కార్మికుల ఉచిత నమోదుకు కృషి చేయాలి

**నల్లగొండ ప్రతినిధి, జనవరి 23, ప్రభాతవార్త:**



ఈ శ్రమ్ పోర్టల్ నందు అసంఘటిత కార్మికులను ఉచిత నమోదుకు కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులకు సూచించారు. సోమవారం జిల్ల కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈ శ్రమ్ పోర్టల్ నందు అసంఘటిత రంగ కార్మికుల ఉచిత నమోదు ప్రక్రియకు సంబంధించి వివిధ శాఖల అధికారులు, కార్మిక సంఘాల నాయకులతో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శ్రమ్ పోర్టల్‌లో చేరిన ప్రతి అసంఘటిత రంగ కార్మికునికి 12 అంకెల ప్రత్యేక గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 16 నుండి 59 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరు అర్హులు, ఈ పథకంలో నమోదు చేసుకోవాడానికి ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయపన్ను చెల్లింపు దారులు, ఈపీఎఫ్, ఈఎస్ఐ చెల్లింపుదారులు అర్హులు కాదు మిగిలిన వారు అందరూ ఈ కార్డు పొందుటకు అర్హులని ఆమె తెలిపారు. ఈ కార్డు ఉంటేనే ప్రభుత్వం ద్వారా అందించే అన్ని రకాల సామాజిక భద్రత పథకాలు వివిధ సంక్షేమ పథకాలు వర్తింప చేయడం జరుగుతుందని అన్నారు. వలస కార్మికులు ఎక్కడ ఉన్నారో గుర్తించి వారికి ఉపాధి కల్పించడం జరుగుతుంది ఇప్పటి వరకు నల్గొం జిల్లాలో 191439 మంది కార్మికులు నమోదు చేసుకోవడం జరిగిందని అన్నారు. నల్లగొండ జిల్లా రాష్ట్రంలో 3వ స్థానంలో ఉన్నదని అన్నారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ ఉపకమిషనర్ రాజేంద్రప్రసాద్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సులు

**-కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**

**మాడ్గులపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:**



పెండింగ్‌లో ఉన్నటువంటి రైతుల వ్యవసాయ భూముల పరిష్కారం కోసం ధరణి వెబ్‌సైట్‌లో నూతనంగా వచ్చిన ఫార్మెట్‌లో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మాడ్గులపల్లి మండలంలోని ఇందుగుల గ్రామంలో ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న భూముల సమస్యలు పరిష్కరించాలని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తమ దగ్గర ఉన్నటు వంటి భూహక్కు పత్రాలతో ధరణి వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను విచారించి ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ కార్యాల యానికి పంపించి సమస్యలు పరిష్కరించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి తహశీల్దార్ శివశంకర్, గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎర్ర కన్నయ్య, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ అక్తర్ ఆలీ, కంప్యూటర్ ఆపరేటర్ సత్యనారాయణతో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లా కలెక్టర్ సారధ్యంలో మహాశివరాత్రి జాతర ఏర్పాట్ల సమావేశం

**మేళ్ళచెరువు జనవరి 23 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం జరిగిన సమావేశంలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి మాట్లాడుతూ మంగళవారం ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ సారధ్యంలో మహాశివరాత్రి జాతర ఏర్పాట్ల సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు, సిమెంట్ పరిశ్రమల అధికారులు, జాతర కమిటీల, ప్రభల కమిటిల, ఎద్దుల కమిటిల సభ్యులు, స్థానిక భక్తులు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో మహాశివరాత్రి జాతర కమిటిల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యమ కారుడికి మంత్రి జగదీష్‌రెడ్డి ఘననివాళులు

**పెన్‌పహాడ్, జనవరి 23, ప్రభాతవార్త:**



అనారోగ్యంతో స్వర్గస్తులైన ఉద్యమ కారుడికి మంత్రి జగదీష్‌రెడ్డి నివాళులు అర్పించారు. మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామానికి చెందిన బందు సైదులు గుండెపోటుతో ఆదివారం మృతి చెందిన విషయం తెలుసుకున్న మంత్రి హుటా హుటిన పొట్లపహాడ్‌కు చేరుకుని సైదులు పార్ధీవ దేహానికి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్‌నారాయణగౌడ్, డీసీఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్యయాదవ్, ఎంపీపీ నెమ్మాది బిక్షం, జడ్పిటీసీ మామిడి అనిత అంజయ్య, మండల అద్యక్షులు దొంగరి యుగంధర్, ఉపాధ్యక్షులు కొండాజానకిరాములు, సర్పంచ్‌లు బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, పుష్పవతి, రైతు సమన్వయ సమితి అద్యక్షులు పొద్దిల నాగార్జున, నాయకులు మామిడి అంజయ్య, సాయిరి లక్ష్మయ్య, సముద్రాల రాంబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మేకపోతుల సీతారాములు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.